Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU

| సంపుటి : 04 | సంచిక : 37 | గురువారం | ఆగస్టు 13, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No : 04 | Issue No : 37 | Thursday | 13 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

### సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది

- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలే అనర్హతను పరిశీలిస్తున్నాం
- అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు
- ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యా బలం ఉంటేనే దక్కుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. అది కోరుకుంటే వచ్చేది కాదని అన్నారు. పరోక్షంగా వైసిపి డిమాండ్‌పై స్పీకర్ స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సాయంత్రం పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను..

- మిగతా 2లో..

## శాసనసభలో మన గొంతు లేదు

- అందుకే ఏకైక ప్రతిపక్షమైనా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు
- అలా గుర్తిస్తే సభలో మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వాల్సి వస్తుంది
- ఆ హక్కు ఇవ్వడం ఇష్టం లేకనే ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు
- అందుకే అసెంబ్లీలో మనం చేయగలిగిందేమీ లేదు
- మండలిలో మంచి సంఖ్యా బలం ఉంది
- అక్కడ ప్రజా సమస్యలపై గట్టిగా గొంతెత్తాలి
- ప్రజా సమస్యలపై గతంలోనూ బాగా పోరాడాం
- ఇప్పుడు కూడా గట్టిగా ప్రశ్నించాలి. నిలదీయాలి
- డీఎస్సీ--2025లో లీకేజీలు. అనేక అక్రమాలు
- వాటిపై 74 రోజులుగా పోరాడుతున్నాం
- ఇప్పటికి 10 రకాలుగా వైయస్సార్‌సీపీ ఆందోళన
- డీఎస్సీ అక్రమాలపై సాక్ష్యాలు, ఆధారాలు చూపాం
- నైతిక బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాల్సిందే
- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరగాల్సిందే
- అప్పుడే అన్ని నిజాలు బయటకు వస్తాయి
- ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన ఇవ్వాలి
- నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారు
- ఆ మాట నిలబెట్టుకోవాలి. నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- రాష్ట్రంలో ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు
- ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు
- తీవ్ర సంక్షోభంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం
- పీపీపీ ప్రాజెక్టులకు ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్
- ఇంకా ప్రైవేటు సంస్థ రుణాలకూ ప్రభుత్వమే వడ్డీ చెల్లింపు
- ఇంత కంటే దారుణం ఇంకా ఏమైనా ఉంటుందా?
- అన్నీ ప్రైవేటీకరిస్తే, ఇక ప్రభుత్వం ఎందుకు?
- కేవలం స్కామ్‌లు. లూటీల కోసమేనా?
- ఇంకా బీసీ నాయకులపై కేసులు. వేధింపులు
- వైయస్సార్‌సీపీ లక్ష్యంగా దారుణ అనైతిక వ్యవహారం
- ప్రభుత్వం విడుదల చేస్తోంది శ్వేతపత్రాలు కావు
- అవి పచ్చ పత్రాలు. పక్కా అబద్ధపు పత్రాలు
- వీటిన్నింటిపై మండలిలో కడిగి పారేయాలి

### ఆ గొంతు వినిపించకూడదని ప్రభుత్వ కుట్ర

- వైసీపీ అధినేత జగన్





ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : శాసనసభ, మండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వైయస్సా ర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన మండలి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై గతంలోనూ బాగా ప్రస్తావించామని, ఈసారి ఇంకా గట్టిగా పోరాడాలని ఆయన సమావేశంలో పార్టీ ప్రజా ప్రతినిధులకు నిర్దేశించారు.

2లో..

## పసిడి ప్రియులకు షాక్..

- రెండు నెలల గరిష్ఠానికి బంగారం ధర
- హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,850
- అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌తో పైపైకి ధరలు
- దేశంలోని ప్రధాన నగరాల్లోనూ భారీగా పెరిగిన పసిడి రేట్లు



ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : బంగారం ధరలు మరోసారి ఆకాశాన్నంటాయి. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడికి డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. బుధవారం నాటి బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు గత రెండు నెలల గరిష్ఠస్థాయికి చేరుకున్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,850గా నమోదైంది. అంతర్జాతీయంగా చైనా సెంట్రల్ బ్యాంకుతో పాటు ఇతర సంస్థాగత ఇన్వెస్టర్లు

2 పేజీలో..

## డిసెంబరు నుంచి ఎస్క్రో ఖాతాల్లో ప్రోత్సాహకాలు

- గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పారిశ్రామిక ప్రాజెక్టులు
- రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న డిఫెన్స్ ప్రాజెక్టులు జాతికి గర్వకారణం
- గ్రీన్ అమ్మోనియా, లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ లాంటి రంగాలపై దృష్టి
- రూ.2,08,406 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదం
- వివిధ ప్రాజెక్టుల ద్వారా 21,627 మందికి ఉద్యోగాల కల్పన
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: ఈ ఏడాది డిసెంబరు నుంచి పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎస్క్రో ఖాతాలను అనుసంధానించాలని సీఎం సూచించారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఇన్సెంటివ్‌లు తప్పనిసరి అయినా ఎంత వరకూ ఆ ప్రోత్సాహకాలను ఇవ్వగలమన్న అంశంపై దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పారిశ్రామిక ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం అయ్యింది.

వివరాలు 2లో..

## చంద్రబాబు ఒక విజనరీ లీడర్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము
- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి



ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా అని స్పష్టం చేశారు.

- మిగతా 2లో..

## ముంబయిలో విరిగిపడిన కొండచరియలు..

### ఏడుగురు మృతి



ప్రజాభూమి ప్రతినిధి, ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో ఏడుగురు మరణించారు.

2లో


## తిరుమలకు వచ్చే విదేశీ భక్తులకు ప్రభుత్వం శుభవార్త

**రేణిగుంట విమానాశ్రయంలో ఈ వీసా సేవలు**

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : తిరుమలలో కొలువుదీరిన కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే విదేశీ భక్తులకు కూటమి ప్రభుత్వం

2లో

## తెలుగు రాష్ట్రాల్లో వానలు ..



2 పేజీలో..

## రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు

### దమ్ముంటే అసెంబ్లీకి రండి

వివరాలు 2లో..

- డిఎస్సీపై అనుమానాలుంటే చర్చించండి
- ఐదేళ్లలో డిఎస్సీ నిర్వహించలేని వారు విమర్శలా
- నిరాధార ఆరోపణలతో ఆందోళన చేయడం సరికాదు
- వైఎస్ జగన్‌కు హోంమంత్రి అనిత సవాల్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్ ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఏపీ హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. అసెంబ్లీలో అన్ని అంశాలను చర్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో 'అధ్యక్షా' అనే అవకాశం కూడా వైకాపా ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వట్లేదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్.. ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ఆందోళన సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

అసెంబ్లీకి రాకుండా బయట ఆరోపణలు చేయడమేంటని వైసీపీని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం అనంతరం వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై స్పందిస్తూ.. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు శాసనసభలో తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించే బాధ్యత ఉందన్నారు. గతంలో శాసనమండలిని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి.. ఇప్పుడు అదే మండలికి తమ పార్టీ ప్రతినిధులను పంపుతున్నారు. మరోవైపు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోవడం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలవడం ఎంత గొప్ప బాధ్యతో.. నియోజకవర్గ ప్రజల సమస్యలను

## రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు

అసెంబ్లీలో ప్రస్తావించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. జగన్‌తో పాటు గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలకు కూడా సభలో ప్రజల తరఫున మాట్లాడే అవకాశం ఉండాలని అన్నారు.ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హోంమంత్రి స్పష్టం చేశారు. రోడ్లపై ఆరోపణలు చేయడం కాదు. జగన్‌మోహన్‌రెడ్డికి ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి. వారి దగ్గర ఉన్న ఆధారాలను సభ ముందు ఉంచాలి. ప్రతి అంశంపై చర్చించి సమాధానం చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీ కంటే గొప్ప ప్రజాస్వామ్య వేదిక మరొకటి లేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను హోంమంత్రి ఖండించారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో మెగా డీఎస్సీని పూర్తి చేయలేకపోయిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీకి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని, నియామకాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధిత అధికారులు ఆధారాలతో వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. అయినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని వైసీపీ పదేపదే డిమాండ్ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసం యువతలో అనుమానాలు సృష్టించే ప్రయత్నమేనన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క డీఎస్సీని కూడా పూర్తి చేయలేని వారు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన తర్వాత అక్రమాలు జరిగాయని ఆరోపించడం విడ్డూరంగా ఉంది. మీ దగ్గర ఆధారాలు ఉంటే అసెంబ్లీకి వచ్చి చూపించండి. ప్రతి అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మెగా డీఎస్సీ నియామకాలన్నీ అక్రమమంటూ ఆరోపణలు చేయడం ద్వారా ప్రభుత్వం మీదనే కాకుండా, కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ప్రతిభపై కూడా అనుమానాలు కలిగిస్తున్నారని అనిత పేర్కొన్నారు. ఐదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ.. కుటుంబాలకు దూరంగా ఉండి కోచింగ్ తీసుకుని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఎంతోమంది అభ్యర్థులు కష్టపడి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన యువత ఇప్పుడు తమ భవిష్యత్తుపై భరోసాతో ముందుకు వెళ్తున్నారు. మొత్తం డీఎస్సీ నియామకాలే అక్రమమని మాట్లాడితే వారి కష్టాన్ని, ప్రతిభను, వారి కుటుంబాల ఆనందాన్ని అవమానించినట్లే కాదా? రాజకీయాల కోసం యువత మనోభావాలతో ఆడుకోవద్దు. నిందలు వేయడం, అలజడి సృష్టించడం కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా చర్చించాలి. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ప్రభుత్వం ప్రతి అంశంపై సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 65 వినతులను స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను అడిగి తెలుసుకుని, పరిష్కారం సాధ్యమైన అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రతిరోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వినతులు స్వీకరిస్తున్నారని హోంమంత్రి తెలిపారు. వినతి తీసుకోవడంతోనే బాధ్యత పూర్తయినట్లు కాదని, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ బాధితులకు సాధ్యమైనంత త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ వ్యవహారంలో డబ్బులు కోల్పోయామని పేర్కొంటూ పలువురు బాధితులు హోంమంత్రిని కలిసి తమ సమస్యను వివరించారు. ఈ వ్యవహారంలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అనిత తెలిపారు. బాధితుల ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించిందని, వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదులను పరిశీలించి, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

## పతిపక్ష హోదా కోరుకుంటే రాదు

ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అయ్యన్న తెలిపారు. ఆరు నెలలుగా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం వివిధ స్థాయిలో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లామని.. తమకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో వేచి చూస్తున్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాని సభ్యులకు కొత్త ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ప్లాట్స్ కేటాయించాలా. అని ప్రశ్నించారు. ఈ విషయంపైనా ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటా మని తెలిపారు. ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపు జీఏడీపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒకే లిఫ్ట్ ఉన్నందున పెద్ద వయస్సు ఉన్న వారు కింది అంతస్తులు కోరుకునేవారని ప్రస్తావించారు. అమరావతిలో మాత్రం ఎక్కువ లిఫ్టులు అందుబాటులో ఉండటం, వెంటిలేషన్, కాలుష్యం తక్కువ తదితర కారణాలతో పెద్ద వయస్సు ఎమ్మెల్యేలు పై అంతస్తులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## పసిడి ప్రియులకు షాక్..

బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తుండటంతో, పెరిగిన డిమాండ్ ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ కారణంగానే దేశీయ మార్కెట్లోనూ పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.

**తెలుగు రాష్ట్రాలు, ప్రధాన నగరాల్లో ధరల వివరాలు..** హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,850 ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,41,010గా, 18 క్యారెట్ల ధర రూ.1,15,380గా ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, తిరుపతి వంటి ప్రాంతాల్లో కూడా దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి.దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో పోలిస్తే చెన్నైలో బంగారం ధర అత్యధికంగా ఉంది. అక్కడ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,380గా ఉండగా, న్యూఢిల్లీలో రూ.1,53,980, ముంబైలో రూ.1,53,830గా నమోదైంది. అయితే, ఈ ధరలకు జీఎస్టీ, తయారీ ఛార్జీలు అదనంగా ఉంటాయని బులియన్ మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

## శాసనసభలో మన గొంతు లేదు

రాష్ట్రంలో ప్రజా సమస్యలు, వారికి సంబంధించిన ప్రతి అంశాన్నీ సభలో బలంగా ప్రస్తావించాలి. ముఖ్యంగా మండలిలో పార్టీకి బలం ఉన్నందున ప్రజా సమస్యలపై ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టేలా పోరాడాలి. గతంలో కూడా పార్టీ ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. కాగా, ఇప్పుడు మరింత సన్నద్ధంగా ఉండాలి. శాసనసభలో వైయస్సార్‌సీపీ గొంతు వినిపించకూడదనే ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తోంది. వైయస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తిస్తే ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడేందుకు నిర్ణీత సమయం, హక్కులు వస్తాయి. అందుకే ప్రభుత్వం ఆ హోదాను ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. దీంతో అసెంబ్లీలో పార్టీకి లభించే అవకాశం పరిమితంగా ఉంటుంది. అందుకే సాక్ష్యాలతో సహా, బయట ప్రెస్‌మీట్ల ద్వారా సమాధానం చెబుతాం. ఆ విధంగా ప్రజలకు ఒకవైపు మాత్రమే కాకుండా, ప్రతి అంశంలోనూ 'నాణేనికి రెండోవైపు' చూపించే ప్రయత్నం చేస్తాం.డీఎస్సీ--2025లో పేపర్ లీకేజీ, అంతులేని అక్రమాలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తాం. అదే మన మొదటి ప్రాధాన్యం. అందుకే ఈ అంశాన్ని శాసనమండలిలో ప్రధానంగా లేవనెత్తాలి. డీఎస్సీ వ్యవహారంపై ఇప్పటికే 74 రోజులుగా దాదాపు 10 రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాం. డీఎస్సీలో అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. ఇంకా వాటిపై సీబీఐ దర్యాప్తు కొనసాగాల్సిందే. డీఎస్సీ అక్రమాలకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలను ఇప్పటికే ప్రజల ముందుంచాం. డీఎస్సీ లీకేజీలు, అక్రమాలపై 74 రోజులుగా దాదాపు 10 రకాల కార్యక్రమాలు చేశాం. డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాల్సిందే. అలాగే ఆ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరపాల్సిందే.డీఎస్సీలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికే ఫస్ట్ ర్యాంకు రావడం చూశాం. మెరిట్ లిస్టులు మారిన వ్యవహారాలు కూడా బయటపడ్డాయి. అందుకే డీఎస్సీ లీకేజీ ఎంతదూరం వెళ్లిందో పూర్తిగా తేలాల్సిందే. అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అయితే సీబీఐ విచారణకు ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అయినా వీళ్లుంటే నిజాలు బయటకు వస్తాయా?. అందుకే మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కూడా కోరుతున్నాం. ఇవన్నీ జరిగితేనే డీఎస్సీలో అక్రమాలన్నీ వెలుగులోకి వస్తాయి. ఈ పరీక్షలో ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా పేరుతో జీవోలు జారీ చేసి అక్రమాలకు తెర తీశారు. వెన్నుపోటు పార్టీ నాయకులే క్రీడా సంఘాల్లో కీలక స్థానాల్లో ఉండటం, వారి పరిధిలోనే సర్టిఫికెట్లు రావడం వంటి అంశాలను పరిశీలించాల్సి ఉంది. పోటీ పరీక్ష లేకుండా, డీఎస్సీ పరీక్ష రాయకుండానే ఉద్యోగాలు ఇచ్చిన పరిస్థితి వచ్చింది. నియామకాలు పూర్తి కాగానే, మళ్లీ జీవోలు మార్చారు. అంటే ముందు చేసినది తప్పని ఒప్పుకున్నట్టే కదా?. మరి ఇన్ని అక్రమాలు, ఆధారాలు కనిపిస్తున్నప్పుడు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందే. సీబీఐ విచారణ జరగాల్సిందే. దాని ద్వారానే అసలు నిజాలు బయటకు వస్తాయి. రెండు జీవోలు.. రెండు మెరిట్ లిస్టులు.. వీడియో, ఆడియో కాల్స్‌పైనా విచారణ జరగాలి. డీఎస్సీ నియామకాల చుట్టూ రెండు జీవోలు, మెరిట్ లిస్టుల మార్పులు, ఉద్యోగాల కోసం డబ్బులు అడిగినట్టుగా ప్రచారంలోకి వచ్చిన ఆడియో, వీడియో కాల్స్ వంటి అంశాలన్నీ సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. ఫోన్ నంబర్లు, లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఉన్నప్పటికీ కేసుల్లో అసలు వ్యక్తుల పేర్లు స్పష్టంగా నమోదు చేయలేదు. సోషల్ మీడియాలో బయటకు వచ్చిన కొన్ని ఆరోపణల్లో ఉద్యోగం కోసం రూ.14.5 లక్షల వరకు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేసినట్టు బాధితులే చెబుతున్నారు. ఇన్ని ఆధారాలు బయట కనిపిస్తున్నప్పుడు డీఎస్సీ ఒక ప్రధాన అంశం. దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరగాల్సిందే. అలాగే మంత్రి లోకేష్ రాజీనామా చేయాల్సిందే. 13 త్రైమాసికాలుగా ఫీజు రియింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉంది. ఒక్కో త్రైమాసికానికి సుమారు రూ.700 కోట్ల చొప్పున రూ.9,100 కోట్లు పెండింగ్. వసతి దీవెన కింద మరో రూ.3,300 కోట్లు పెండింగ్. రెండూ కలిపి రూ.12,400 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. కానీ వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.2,900 కోట్లు మాత్రమే. అంటే ఇంకా, రూ.9 వేల కోట్లకు పైగా బకాయి పడ్డారు. బీసీల తలరాతలు మార్చే ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్నే నిర్వీర్యం చేస్తున్నారు. కాబట్టి బకాయిలపై మండలిలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. చచర్చ కోస పట్టుబట్టాలి. విద్యార్థుల తరఫున మండలిలో గట్టిగా పోరాడాలి.రాష్ట్రంలో రైతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. పంటలు వేసుకోమని చెప్పి 40 శాతం పెట్టుబడి పెట్టిన తర్వాత ఇప్పుడు నీళ్లు ఇవ్వలేమంటున్నారు. రైతులకు అండగా ఉన్న ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. వీటన్నింటితో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. అందుకే వారి సమస్యలపైనా మండలిలో గట్టిగా పోరాడాలి. 'ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్' అన్నట్లుగా 'పీపీపీ':కొత్త పీపీపీ విధానం చూస్తే 'ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్' అన్నట్టుగా ఉంది. పీపీపీ ప్రాజెక్టులకు ప్రభుత్వంమే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాలని నిర్ణయించడం దారుణం. ఇంకా ఆ ప్రైవేటు సంస్థ తీసుకునే రుణాలకు వడ్డీ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందంటున్నారు!. అంటే రాయితీలు కూడా ప్రభుత్వం ఇవ్వాలి. ఆ తర్వాత ఆ ప్రైవేటు కంపెనీలు పజల నుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేసుకోవచ్చంటున్నారు. అంటే ప్రైవేటుకు అన్ని రాయితీలు ఇచ్చి చివరకు ప్రజలపైనే 'బాదుడే బాదుడు' కార్యక్రమం అన్నమాట.తాగు నీరు, స్కూళు ,, ఆస్పత్రులు, రవాణా సహా ప్రజా సేవలను పీపీపీ పరిధిలోకి తెస్తామంటున్నారు. అన్నీ ప్రైవేటుకే అప్పగిస్తే ఇక ప్రభుత్వం ఉండేది ఎందుకు? కేవలం స్కాంలు చేసి లూటీ చేయడానికా?.ఇంకా దిశ వ్యవస్థ రద్దు వల్ల, రాష్ట్రంలో మహిళలు, యువతులకు రక్షణ లేకుండా పోయింది. బీసీ నాయకులపై కేసులు కీలక అంశాలు. గాంధీ పుట్టిన దేశంలో శాంతియుత నిరసనలు చేసినా కేసులు పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మనం శాంతియుతంగా నిరసనలు చేసినా కేసులతో అణచివేయాలని చూస్తున్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారు. వీటన్నింటిపై కచ్చితంగా కోర్టులను ఆశ్రయిస్తాం. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామనే కక్షతో అన్యాయమైన కేసులు పెడుతున్నారు.జరగని ఘటనను జరిగినట్టుగా వక్రీకరించి చింతాడ రవిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. ఆ కేసుల కోసం దొంగ సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. గుంటూరులో ముస్తఫాపై తప్పుడు కేసు పెట్టారు. ఎమ్మెల్యే విరూపాక్షిపైనా అక్రమ కేసులు పెట్టారు. పార్టీలో బీసీ నాయకులను లక్ష్యంగా చేసుకుని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఇంకా కారుమూరు సునీల్‌పైనా తప్పుడు కేసు పెట్టారు. ప్రశ్నించే వారందరిపైనా తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. చంద్రబాబు ఆర్భాటంగా విడుదల చేస్తున్న వైట్‌పేపర్లన్నీ 'ఎల్లో పేపర్లు'. ఇంకా చెప్పాలంటే పచ్చి అబద్ధాల పత్రాలు. ఆ పత్రాల్లో ప్రభుత్వం చెప్పిన అంశాలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి. ఆ వైట్‌పేపర్లలోని అబద్ధాలను ఆధారాలు, సాక్ష్యాలతో ఇప్పటికే బయటపెట్టాం. వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అందిస్తాం. మన పార్టీ తరఫున ఎవరు మాట్లాడినా సాక్ష్యాలు, ఆధారాలతో మాట్లాడాలి. అది నేనైనా, మీరైనా, మరెవరైనా సరే. ఒక నివేదికలోని అంశాన్ని ప్రస్తావిస్తే.. ఆ నివేదిక ఎక్కడిది? ఏది? ఆ సమాచారం ఏ పేజీలో ఉంది? ఆ సమాచారం ఎక్కడి నుంచి వచ్చింది అన్నది కూడా ప్రజలకు చూపించాలి. సోర్స్ లేకుండా ఆరోపణలు చేయొద్దు. పూర్తి ప్రిపరేషన్‌తోనే ప్రజల ముందుకు వెళ్లాలి. వైయస్సార్‌సీపీ ఏది మాట్లాడినా సాక్ష్యాలు, ఆధారాలు.. అంటే పక్కా సోర్స్‌తో మాట్లాడుతుంది. నేను కానీ, పార్టీ నాయకుడు కానీ మాట్లాడే ప్రతి అంశానికి సోర్స్ చూపిస్తాం. అదే చంద్రబాబు మాత్రం తాను చెప్పే ఏ అంశాలకు సోర్స్ చెప్పడు. ఎందుకంటే అవన్నీ అబద్ధాలు కాబట్టి. పచ్చి అబద్ధాలు చెప్పడమే 'వెన్నుపోటు పార్టీ' పని. మాట్లాడితే చంద్రబాబు విజన్ డాక్యుమెంట్లు అంటాడు. గతంలో కూడా విజన్--2020 అంటూ నానా హడావిడి, హంగామా, భారీ ప్రచారం చేశారు. కానీ, వాస్తవంగా దాని వల్ల సాధించిందేమీ లేదు. అసలు విజన్--2020 డాక్యుమెంట్ ఏమైంది? అందులో చెప్పిన దాంట్లో ఎన్ని సాధించారు? వీటికి సమాధానం లేదు. ఇక ఇప్పుడు విజన్--2047 అంటూ హడావిడి చేస్తున్నారు. కాగా, గతంలో విజన్--2020కి సంబంధించి, 2000లో స్విస్ మంత్రి పాస్కల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సందర్భాన్ని ఏమన్నారనే విషయాన్ని ఈ సందర్భంగావైయస్ జగన్ గుర్తు చేశారు. 'అలాంటి మాటలు తమ దేశంలో చెబితే జైల్లోనో, మానసిక ఆస్పత్రిలోనో పెడతారు' అన్నారు. కళ్ళార్పకుండా పచ్చి అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబుకు సాటి లేరు. అదే స్థాయిలో అబద్ధాలు చెప్పేలా లోకేష్‌కు కూడా శిక్షణ ఇచ్చారు. కేవలం అబద్ధాలు చెప్పడం, అదే పనిగా ప్రచారం చేసుకోవడం వెన్నుపోటు పార్టీకి అలవాటు. ప్రిపరేషన్ లేకుండా ఎవరూ మాట్లాడొద్దు. పూర్తిగా కసరత్తు చేసి మాట్లాడితేనే విషయం ప్రజలకు బలంగా చేరుతుంది. కంటెంట్ అనేది అత్యంత ముఖ్యమైనది. ప్రతి అంశాన్నీ ఆధారాలు, సాక్ష్యాలతో వివరించాలి. సబ్జెక్టుల వారీగా సభ్యులు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి. జూనియర్ డాక్టర్లు స్టైఫండ్ పెంపు కోసం ఆందోళన చేస్తున్నారు. వారి డిమాండ్లు ప్రభుత్వం ఒప్పుకోలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఇంకా రాష్ట్రంలో ఉద్యోగులు సహా ఏ వర్గమూ సంతృప్తిగా లేదు. మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత.. ఏ వర్గమూ సంతోషంగా లేదు. పాత పథకాలను రద్దు చేశారు. కొత్త పథకాలు మోసాలుగా మారాయి. మహిళలకు ఇచ్చే సున్నా వడ్డీ పథకాన్ని కూడా రద్దు చేశారు. ప్రభుత్వ స్కూళ్లు మూతపడుతున్నాయి. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఆ గణాంకాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. మహిళలకు బ్యాంకుల ద్వారా అందుతున్న రుణాల సంఖ్య కూడా తగ్గుతోంది. జీవో నెం:3 అమలు చేస్తామని ఎన్నికల ముందు చెప్పి మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు దాని ఊసే లేదు. ఆర్టీసీని కూడా ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి వీటన్నింటిపై మండలిలో గట్టిగా మాట్లాడాలని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ ప్రజా ప్రతినిధులకు" వైయస్ జగన్ దిశా నిర్దేశం చేశారు.

## డిసెంబరు నుంచి ఎస్రో్క ఖాతాల్లో ప్రోత్సాహకాలు


పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదాన్ని తెలియచేసింది. తద్వారా 21,627 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలను కల్పించనున్నారు. ఇప్పటి వరకూ జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా 363 ప్రతిపాదనల ద్వారా రూ.13.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం దక్కింది. ఈ పెట్టుబడుల ద్వారా 10.86 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. గ్రీన్ అమ్మోనియాతో పాటు లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ రంగాల్లో పెట్టుబడులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో పరిశ్రమల్ని ప్రోత్సహించేలా ఏం చేయాలన్న దానిపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల గురించి ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. కొందరు పనిగట్టుకుని కాలుష్యకారకాలంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అసత్యాలను నమ్మించి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్న డేటా సెంటర్లన్నిటికీ 3.5 టీఎంసీల నీరు సరిపోతుందని అన్నారు. డేటా సెంటర్లపై ఉన్న అపోహలను తొలగించేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు రాజకీయ నిరుద్యోగులు సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గ్రావిటీపై విశాఖలోని పరిశ్రమలకు పుష్కలంగా నీటిని తీసుకెళ్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వస్తున్న పరిశ్రమల ద్వారా రాష్ట్రంలోని ఎకోసిస్టమ్‌కు ఎంత విలువ జోడిస్తున్నామన్న అంశాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏపీకి వచ్చే పర్యాటకులను ఆకట్టుకునేలా ఆతిథ్య రంగంలో వస్తున్న హోటల్ భవనాలు ప్రత్యేక నిర్మాణాలుగా ఉండేట్టు చూడాలని అన్నారు.

**సెప్టెంబరు నాటికి అందుబాటులోకి 175 ఎంఎస్ఎంఈ పార్కులు**

రాష్ట్రంలో ఏర్పాటవుతున్న రక్షణ రంగ ప్రాజెక్టులన్నీ జాతికి గర్వకారణమేనని సీఎం స్పష్టం చేశారు. పుట్టపర్తి సమీపంలో డిఫెన్సు, హిందుపూర్ సమీపంలో ఏరో స్పేస్ ప్రాజెక్టులు రావాలని సీఎం నిర్దేశించారు. మూలపేట పోర్టు డిసెంబరులో ప్రారంభించేలా నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్, ఆధునిక వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ ప్రాజెక్టులను అనుసంధానించాలని అన్నారు. రాయలసీమలో పండే ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు వెళ్లేలా రోడ్ రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండాలన్నారు. గత ఏడాది నుంచి కుదుర్చుకున్న పెట్టుబడి ఒప్పందాలు, ఎస్ఐపీబీలో అనుమతి పొందిన ప్రాజెక్టులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు నాటికి మిగిలిన 37 ఎంఎస్ఎంఈ పార్కులను కూడా పూర్తి చేసి 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు అందుబాటులోకి రావాలన్నారు. వన్ ఫ్యామిలీ- వన్ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టాలని సీఎం నిర్దేశించారు.

## చంద్రబాబు ఒక విజనరీ లీడర్

సాంకేతికత, పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా అమరావతి నిర్మాణానికి, ఐటీ, పారిశ్రామిక రంగాల పురోగతికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఈ ప్రశంసలపై టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి



ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను బహుకరించారు. ఆ పుస్తకంలోని రాజధాని అమరావతి విశేషాలు, ఫొటోలను రాష్ట్రపతి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నిజమైన అభివృద్ధికి చిరునామా అని, ఒక విజనరీ లీడర్ అని రాష్ట్రపతి ప్రశంసల వర్షం కురిపించారు. అంతేకాకుండా, ఎంపీ అప్పలనాయుడి నిబద్ధతను రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతిరోజూ సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరు నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంస్కారం, నిరాడంబరత కలిగిన అప్పలనాయుడిని చూస్తుంటే "నన్ను నేను చూసుకున్నట్లే ఉంది" అని అన్నారు.

## తిరుమలకు వచ్చే విదేశీ భక్తులకు ప్రభుత్వం శుభవార్త

శుభవార్త చెప్పింది. తిరుపతి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయంలో ఈ - వీసా సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. గతంలో తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం విదేశీ భక్తులు రావాలంటే.. ముందుగా చెన్నై, బెంగళూరు లేదా హైదరాబాద్ చేరుకోవాల్సి వచ్చేది. అక్కడ ఈ -వీసా ప్రక్రియ పూర్తి చేసుకుని ఆ తర్వాత శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి చేరుకునే వారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో తిరుపతి విమానాశ్రయంలో ఈ వీసా సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఇకపై ప్రయాణికులు విదేశాల నుంచి నేరుగా తిరుపతి విమానాశ్రయం చేరుకొని ఈ - వీసా ప్రక్రియ ముగించుకునే అవకాశం ఉంటుంది. ప్రయాణానికి కనీసం పది రోజులు ముందే ఆన్‌లైన్‌లో ఈ - వీసాను ప్రయాణికులు అందుకోవాల్సి ఉంటుంది. యితే తిరుపతి విమానాశ్రయంలో అంతర్జాతీయ సర్వీసులు లేనప్పటికీ ముందస్తుగానే ఈ - వీసా కౌంటరును కేంద్ర పౌర విమానయాన శాఖ మంజూరు చేసింది. త్వరలోనే ఈ విమానాశ్రయం నుంచి ఇంటర్నేషనల్ సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.

## ముంబయిలో విరిగిపడిన కొండచరియలు..

బుధవారం తెల్లవారుజామున 3.48 గంటల సమయంలో ముంబయి తూర్పు శివారులోని కుర్లా ప్రాంతంలో ఈఘటన జరిగింది.

ఈ ప్రమాదంలో నలుగురు గాయపడగా, మరో ఆరుగురు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్, సుమారు 50 మంది బృహన్‌ముంబయి మునిసిపల్ కార్పోరేషన్ (బిఎంసి) సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. సుమారు 6నుండి 8మంది కొండచరియల కింద చిక్కుకుపోయి ఉండవచ్చని డిజిపి తెలిపారు. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో వానలు ..

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడింది. కానీ ఇది ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులకు కాస్త దూరంగా, బెంగాల్ సమీపంలో కేంద్రీకృతమై ఉండి, కోల్‌కతా మీదుగా తీరం దాటబోతోంది. దీనివల్ల అక్కడ ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే, ఈ అల్పపీడనం వల్ల ఏర్పడిన ఉపరితల వాయు చక్రవాత తుపాను దాదాపు 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, దక్షిణ భారతదేశం వైపుగా చొచ్చుకొచ్చింది. ఈ కారణంగానే తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతు న్నాయి. బుధవారం హైదరాబాద్ నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. పంజాగుట్ట, అమీర్‌పేట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్,లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్, బంజారాహిల్స్, మణికొండ, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ మందగించింది.



# ఇంద్రకీలాద్రిపై వైభవంగా ముగిసిన ఆషాఢ మాస సారె సమర్పణ మహోత్సవం







**జమ్మిదొడ్డిలో ప్రత్యేక పూజలు ..శోభాయ మానంగా ఊరేగింపు**

**అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ముగింపు సారె సమర్పించిన ఈవో వి.కే. శీనానాయక్ దంపతులు & దేవస్థానం సిబ్బంది కుటుంబాలు**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఇంద్రకీలాద్రిపై వెలసిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి, అత్యంత భక్తిశ్రద్ధలతో నెల రోజుల పాటు నిర్వహించిన ఆషాఢ మాస సారె సమర్పణ మహోత్సవం బుధవారం (ఆగస్టు 12) తో అత్యంత వైభవంగా ముగిసింది. ఆషాఢ బహుళ అమావాస్య, ఆషాఢ మాస ముగింపు రోజు ఉదయం దేవస్థానం సిబ్బంది అంతా ఏకమై అమ్మవారికి ముగింపు సారెను సమర్పించారు.

**జమ్మిదొడ్డిలో ప్రత్యేక పూజలు – శోభాయమానంగా ఊరేగింపు:**చివరి రోజు ఉదయం 9:00 గంటలకు ఆలయ స్థానాచార్య ఆధ్వర్యంలో జమ్మిదొడ్డి వద్ద సారె సంభారాలకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మేళతాళాల కోలాహలం నడుమ కనకదుర్గ నగర్ మీదుగా అమ్మవారికి సమర్పించే సారె సంభారాలతో శోభాయమానంగా ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు.

**అమ్మవారికి దేవస్థానం సిబ్బంది ముగింపు సారె సమర్పణ:**దేవస్థానం సిబ్బంది తరఫున ఆషాఢ మాస ముగింపు సారెను ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కే. శీనానాయక్ దంపతులు మరియు దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) ప్రత్యేకంగా సమర్పించారు. జమ్మిదొడ్డి నుండి బయలుదేరిన ఈ శోభాయాత్ర మహా మండపం 6వ అంతస్తుకు చేరుకుని, అక్కడ వేంచేసి ఉన్న అమ్మవారికి పట్టు వస్త్రాలు, మంగళద్రవ్యాలు, ఫలహారాలు మరియు సారె సంభారాలను నివేదించారు.

అమావాస్య శుభదినం కావడం, ఆషాఢ మాసానికి చివరి రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, సాధకులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారికి మోదకంతో సారె సమ ర్పించారు. సారె సమర్పించిన భక్తులందరికీ దేవస్థాన అర్చకులు ప్రత్యేకంగా సామూహిక ఆశీర్వ చనం అందజేసి, ఉచిత ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఆలయ ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సి.హెచ్. రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. రమా దేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఎన్. రమేష్ బాబు, ఎం. తిరుమల రావు, డాక్టర్ కె. గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అశోక్ కుమార్, రవీంద్రనాథ్ ఠాగూర్, సూపరింటెండెంట్లు సి.ఎల్ .ఎన్. రాజు, బి.కళ్యాణి, చందు శ్రీనివాస్ మరియు దేవస్థాన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రుల య్యారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పి.రా ఘవ రాజు, హరికృష్ణ, ఎ. శ్రీనివాసరావు, జి. సరోజినీ దేవి పాల్గొన్నారు.





## చలపల్లిలో ఘనంగా వరుణ కటాక్ష యాగం

### యాగంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

చలపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో వరుణ కటాక్ష యాగం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొని యాగం చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ నిర్వాహకులు, వేదపండితులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వరుణ దేవునికి పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు పుష్కలంగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిం చారు. తొలుత శ్రీ లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా



విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మన దేశంలో వ్యవసాయం ప్రకృతిపై, ముఖ్యంగా వర్షపాతంపై ఎంతో ఆధారపడి ఉందన్నారు. సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కాలువలు, జలాశయాలు నీటితో నిండాలని, రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో జీవించాలని, అవనిగడ్డ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని శ్రీ లక్ష్మి గణపతి స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, ప్రశాంతతకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు,చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలం నాగమణి,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు ,ముమ్మనేని రాజ్ కుమార్,నిడమనూరి దిలీప్,దిరిశం బాలకోటయ్య,పరిసే మౌళి,రావెళ్ల ఉదయ్,మోర్ల శివ,షేక్ నభీ ఘోరీ,దిల్షాద్ నజరానా,కిలారు ఓంకారం,రావి చిట్టి,కొడాలి మురళి,షేక్ సిలార్,మేకా శ్రీనివాసరావు,మేకా వెంకటేశ్వరరావు,మల్లుపెద్ది దుర్గామహేష్,గుత్తికొండ వంశీ,వాసిరెడ్డి రాకేష్,వేముల హరి,నర్రా చిన్ని,గొర్రిపర్తి సుబ్బారావు,మల్లంపల్లి శివ రామ కృష్ణ, ఇబ్రహీం, మేడికొండ రవి బాబు,నాదెళ్ల నరసయ్య,జన్ను అయ్యప్ప,ముమ్మనేని సన్ని,జన్ను నాంచారయ్య, చిలుకోటి సుబ్బు,అబ్దుల్ అజీజ్,మాలంపాటి లీల,రావి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి తెలుగువన్ ఫౌండేషన్ రూ.25 వేల ఆర్థిక సహాయం..

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, రావివారిపాలెం గ్రామానికి చెందిన దావు తరుణ్ తేజ్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నారు. తండ్రి దావు వీరయ్య, తల్లి నాగేశ్వరరావు వ్యవసాయ పనులు చేసుకుంటారు. తన కుమారు తరుణ్ తేజ్ చదువుకు సహాయం చేయమని కంఠంనేని రవిశంకర్ ని కోరడంతో తెలుగువన్ ఫౌండేషన్ రూ.25,000/- చెక్కును రావివారిపాలేం గ్రామంలో కంఠంనేని శివశంకర్ (పెదబాబు)చేతుల మీదుగా తల్లి తండ్రులకు అందజేశారు. తెలుగువన్ ఫౌండే షన్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించారని మా బాబు తరుణ్ తేజ్ చదువుకు చేయూత నిచ్చిన కంఠంనేని రవిశంకర్, శివశంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని మచిలీపట్నంలో జూనియర్ డాక్టర్ల శాంతియుత నిరసన

### స్టైఫండ్ పెంచాలని డిమాండ్ .. అత్యవసర సేవలు కొనసాగింపు




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు చేపట్టిన నిరసన కార్య క్రమంలో భాగంగా మచి లీప ట్నం ప్రభుత్వ ఆసు పత్రి లో జూనియర్ డాక్టర్లు బుధవారం శాంతియుత నిర సన చేప ట్టారు. ఆసుపత్రి ఆవరణలో తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేశారు.జూనియర్ డాక్టర్లకు అందుతున్న స్టైఫండ్ను తక్షణమే పెంచాలని వారు డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకతో పోల్చితే ఆంధ్రప్రదేశ్లో జూనియర్ డాక్టర్లకు అందుతున్న స్టైఫండ్ చాలా తక్కువగా ఉందని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న విధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా స్టైఫండ్ను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ నిరసన కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను కొనసాగిస్తున్నామని జూనియర్ డాక్టర్లు తెలిపారు. అత్యవసర సేవలతో పాటు అన్ని వైద్య సేవలను యథావిధిగా అందిస్తున్నామని స్పష్టం చేశారు.జూనియర్ డాక్టర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూ లంగా పరిశీలించి స్టైఫండ్ పెంపుపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.ఈ నిరసన కార్యక్ర మంలో జూనియర్ డాక్టర్ల మచిలీపట్నం అధ్యక్షుడు డాక్టర్ కే. శివబ్రహ్మం, ఉపాధ్యక్షుడు డా. సీహెచ్. అనిల్ కుమార్, డా. ఎం. కోమల్ ఫణిర్మయి, కార్యదర్శి డా. దివాకర్ రెడ్డి, ఉప కార్యదర్శి టి. రామకృష్ణ, ఎ. సంతోషిని తదితర జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

## లేటరైట్ వర్గీకరణపై కేంద్రం బిగ్ క్లారిటీ

### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లేఖకు కేంద్రం సమాధానం



**కేంద్ర గనుల శాఖ నుంచి లోక్సభలో స్పష్టమైన వివరణ**

**వివరాలు వెల్లడించిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

లేటరైట్ ఖనిజాన్ని బాక్సైట్గా వర్గీకరించి మేజర్ మినరల్గా మార్చారనే అంశంపై నెలకొన్న అనుమానాలకు కేంద్ర గనుల శాఖ పూర్తి స్పష్టత ఇచ్చింది. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి లోక్సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా కీలక సమాధానం ఇచ్చింది.కేంద్రం ఇచ్చిన్ ముఖ్యాంశాలు:వర్గీకరణలో మార్పు లేదు: లేటరైట్ ఖనిజ వర్గీకరణలో ఇటీవల ఎలాంటి మార్పులు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.థ్రెషోల్డ్ ప్రమాణాలు: 2018 ఏప్రిల్ 25న ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (IBM) జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం కేవలం బాక్సైట్ థ్రెషోల్డ్ విలువలు మాత్రమే నిర్ణయించబడ్డాయి.అల్యూమినస్ లేటరైట్: అల్యూమినా (Al_2O_3) కనీసం 20% ఉండాలి.బాక్సైట్: అల్యూమినా కనీసం 30%, సిలికా గరిష్ఠంగా 7% ఉండాలి.ముఖ్యమంత్రి లేఖకు సమాధానం: ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 2026 మే 26న కేంద్రానికి లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం దానిని సమగ్రంగా పరిశీలించి 2026 జూలై 3న స్పష్టమైన సమాధానం పంపింది.ట్రాన్సిషన్ పీరియడ్ అవసరం లేదు: మైకా, క్వార్ట్జ్, ఫెల్డ్స్పార్, బారైట్స్ వంటి ఖనిజాల రీతిలో లేటరైట్ విషయంలో ఎలాంటి మార్పులు జరగనందున, ప్రత్యేకంగా ట్రాన్సిషన్ పీరియడ్ ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది."లోక్సభలో ఈ విషయాన్ని బలంగా ప్రస్తావించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు, గనుల రంగానికి ఉన్న సందేహాలను నివృత్తి చేసి, కేంద్రం నుంచి స్పష్టమైన వివరణ తీసుకురాగలిగాం అని వల్లభనేని బాలశౌరి అన్నారు.

## కళ్ళే లలిత వీధిలో 57నెలలు నుండి ప్రతి నెల అన్నసమారాధన

### వేనోళ్ల కొనియాడబడుతున్న కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు



అన్నసమారాధన చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు...

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

సమాజ హితం కొరకు పాటుపడే వారికి దేవుడు మానవ రూపంలో వచ్చి ఆశీర్వదిస్తారని అనడానికి ప్రతినెలా స్వర్గీయ కళ్ళే లలిత ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదానమని వేనోళ్ల ప్రజలు కొనియాడతున్నారు. అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో కళ్ళే లలిత ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 57నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేద లకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నా రు. కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారి కి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అంతేకాకుండా కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదల చదువుల నిమిత్తం స్కాలర్షిప్ ఇవ్వడం, సైకిల్ అందజేయడం, నిరం తరం 365రోజులు పాటు చల్లని కూలింగ్ ఫ్రిజ్తో కూడిన చలివేంద్రం ఏర్పాటు, శానిటేషన్ సిబ్బందికి వస్త్రాలు,చెత్త సేకరణకు డస్ట్ బిన్స్ ఇవ్వడం, రోగులకు ఉచిత మెడిసిన్, భోజనాలు, పేద మహిళల జీవనోపాధి నిమిత్తం తోపుడు బండ్లు పంపిణీ చేయడం





జరిగిందని అన్నారు. మున్ముందు మరింత సహాయ సహకారాలు ట్రస్ట్ ద్వారా అందిస్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,అనిల్, ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి వారి ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినాన శ్రీ కోదండ రామాలయం బ్రహ్మపురం నందు నందుఅన్నదాన కార్యక్రమం జరుపబడినది ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్ సలహాదారులు దేసు సుబ్రహ్మణ్యం రాష్ట్ర అధ్యక్షులు ఊస వెంకటేశ్వరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసు దేవ హనుమంతరావు జిల్లా అధ్యక్షులు బూరగడ్డ కొండబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ ఏబి దుర్గారావు ట్రెజరర్ ఊర రామాంజనేయులు సెక్రెటరీ కాంతారావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ సమయం పిచ్చి బాబు వైస్ ప్రెసిడెంట్ కే కృష్ణ సహాయ కార్యదర్శి రాష్ట్ర వికృష్ణ ఈసీ నెంబరు కె నాగేంద్ర ఇంద్ర అప్పారావు రమణ దుర్గారావు సుధాకర్ జల్లూరి రాంబాబు సురేంద్ర దుర్గా మ ల్లే శ్వరి ప్రసాద్ రాయుడు ప్రసాద్ రాజు మరియు కమిటీ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయ ప్ర దం చేసినారు వారికి వారి కుటుంబాలకు మరియు దాతల కుటుంబాలకు అయ్యప్పస్వామి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్న ట్లు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలిపింది.



## ఈడేపల్లి లో శ్రీ సత్యసాయి మందిరంలో శ్రీ సత్య సాయి శ్రావణ లక్ష్మి వైభవం


మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



స్థానిక ఈడేపల్లి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి మందిరము నందు, శ్రావణమాసం సంద ర్భంగా, " శ్రీ సత్య సాయి శ్రావణ లక్ష్మి వైభవ కార్యక్రమాన్ని, నిర్వహిస్తున్నట్లు, సమితి కన్వీనర్, పోతుకూచి ఆంజనేయ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా 30 రోజుల కరపత్రాన్ని, ఆవిష్కరించినారు. సమితి సమన్వయకర్త అనుమకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ , శ్రావణమాసం నెల రోజులు, గురువారాలు మందిరంలోనూ, మిగిలిన రోజుల్లో, భక్తుల ఇండ్ల వద్ద ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు, ప్రతిరోజు సాయంత్రం,6:30 నుంచి, లలితా సహస్రనామ పారాయణ, లింగాష్టకం మణిద్వీప పారాయణ, లలితా చాలీసా, సాయి గాయత్రి హోమం, హనుమాన్ చాలీసా నామ సంకీర్తన మంగళహారతి, 7 గంటల 45 నిమిషాల తో కార్యక్రమాన్ని ముగిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా ఆధ్యాత్మిక సహ సమన్వయకర్త, తుర్లపాటి గిరీష్ బాబు మాట్లాడుతూ, ప్రారంభ రోజైన గురువారం నాడు, జిల్లా అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త వి లక్ష్మి ప్రసూన, జ్యోతి ప్రజ్వలనముతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు, ప్రతిరోజు జరిగే శ్రావణ లక్ష్మి వైభవ కార్యక్రమంలో, మహిళందరూ పాల్గొని సాయి మాత అనుగ్రహాన్ని పొందవలసిందిగా తెలియజేసిరి. స్వామివారి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా, నిర్వహిస్తున్న సత్య సాయి శ్రావణ లక్ష్మి వైభవం కార్యక్రమంలో, భక్తులందరూ పాల్గొనవలసిందిగా పలువురు వక్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో, ఎంబి రామ్మూర్తి, వై రాజమోహన్, మహిళ విభాగ సభ్యురాలు , కాళి కాదేవి , మైలవరపు అనురాధ, సమయమంతుల లక్ష్మి విశాలి, లక్ష్మిబాయి, కొట్టి నాగమణి వెంకటలక్ష్మి,పాల్గొన్నారు.

## మండల స్థాయి సమావేశంలో పార్టీ కార్యక్రమాలపై సమీక్ష

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మచిలీపట్నంలోని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమా వేశంలో పార్టీ విధి విధానాలు, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, డోర్ టు డోర్ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ విస్తృతంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రతి గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను చేరవేయాలని సూచించారు.

గోపు సత్యనారాయణ మాట్లా డుతూ పార్టీ క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలను క్రమపద్ధతిలో నిర్వహించాలని, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె నాని, క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమశేఖర్, కాగిత గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇన్చార్జిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఏలూరు,పశ్చిమగోదావరిజిల్లా 4
గురువారం,13,ఆగస్ట్ 2026

# దివ్యాంగురాలికి రూ.36 వేల ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఆగస్టు నెలలో నరసాపురానికి చెందిన దివ్యాంగురాలు పల్లి సుజాతకు రూ.36 వేల ఆర్థిక సహాయం అందజేశారు.పల్లి సుజాత 35 సం లు. పుట్టుకతోనే పోలియో వ్యాధికి గురై రెండు కాళ్లు చచ్చుపడిపోవడంతో నడవలేని పరిస్థితిలో ఉంది. సుమారు 20 సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో తన అన్న ఆనంద్ వద్ద ఉంటూ జీవనం సాగిస్తోంది. సుజాతను తన అన్న ఆనంద్ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూనే కంటికి రెప్పలా చూసుకుంటూ వస్తున్నారు.ఇటీవల సుజాతకు నాలుక క్యాన్సర్ సోకడంతో చికిత్సలో భాగంగా నాలుకలో సుమారు 80 శాతం తొలగించాల్సి వచ్చింది. దీంతో ఆమె మాట్లాడలేని పరిస్థితికి చేరుకుంది. ఇప్పటికే దివ్యాంగురాలిగా ఉన్న సుజాతకు క్యాన్సర్ రావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. సుజాత చికిత్స కోసం ఆమె అన్న ఆనంద్ తన స్థాయికి మించి వేలాది రూపాయలు ఖర్చు చేశారు.ఈ పరిస్థితిని తెలుసుకున్న కుటుంబ సభ్యులు జై భీమ్ యువసేన ఫౌండేషన్‌ను సహాయం చేయాలని కోరారు. దీంతో ఫౌండేషన్‌కు చెందిన సభ్యులు తమ వంతుగా విరాళాలు అందించగా, మొత్తం రూ.36 వేల నగదును సుజాతకు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అల్లూరి సీతారామరాజు జాతీయ స్మారక అవార్డు గ్రహీత గెద్దం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేదలు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి నెల సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, అవసరమైన వారికి తమ వంతు సహాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని, జై భీమ్ యువసేన ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ గెద్దం సందీప్, వెంకటేశ్వర్లు రైల్వే ఉద్యోగులు రవికుమార్ ,సారధి బాబు, మహిళా పోలీస్ సులోచన, భారతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట సంఖ్యతో ప్రభుత్వ పథకాల లబ్ధి

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:



రైతులందరూ 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జె. భవాని సూచించారు. ఈ సంఖ్య ద్వారా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాల రాయితీలు, పంట నష్టపరిహారం వంటి ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చన్నారు. బుధవారం ఈదరలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వరి, మినుము సాగు చేసిన రైతులు ఈ నెల 15లోగా పంటల బీమా చేయించుకోవాలని, వరికి రూ.840, మినుముకు రూ.300 ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున ఆరుతడి పంటలు, అపరాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. రైతు విశిష్ట సంఖ్య నమోదుకు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, మొబైల్‌తో రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రక్షిత, విక్టర్ శామ్ పాల్ పాల్గొన్నారు.

# తోటగూడెంలో పిచ్చికుక్క స్వైర విహారం

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు



పెదపాడు మండలం తోటగూడెం గ్రామంలో పిచ్చికుక్క హల్‌చల్ చేసింది. గ్రామానికి చెందిన పలగాని రోసమ్మ అనే వృద్ధురాలిపై పిచ్చికుక్క దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయాల పాలయ్యింది.అదే కుక్క గ్రామంలో ఓ గేదెపై కూడా దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. వృద్ధురాలిపై దాడి జరగడంతో స్థానికులు వెంటనే స్పందించి ఆమెకు ప్రాథమిక సహాయం అందించారు. అనంతరం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, తీవ్రంగా గాయపడిన రోసమ్మను ఆస్పత్రికి తరలించారు.గ్రామంలో పిచ్చికుక్క సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.గ్రామంలో తిరుగుతున్న పిచ్చికుక్కను వెంటనే పట్టుకుని, ప్రజలకు రక్షణ కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తోటగూడెం గ్రామస్తులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి చింతలపూడి




చింతలపూడి పట్టణ అభివృద్ధిలో భాగంగా గురుబట్లగూడెం నాలుగు రోడ్ల కూడలి నందు అతి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న వాటర్ ఫౌంటెన్--1 నిర్మాణ పనులను శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు పరిశీలించారు.అందులో భాగంగా అక్కడ చేరుకున్న ప్రయాణికులతో, మహిళలతో శాసనసభ్యులు ఆత్మీయంగా ముచ్చటించి, వారి సమస్యలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# యాప్ ద్వారా ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



యాప్ ద్వారా ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసి పాత పద్ధతి లో అమ్మకాలు చేపట్టాలని, పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు డిమాండ్ చేశారు.బుధవారం కైకరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఎరువులు సమస్యలపై వారు మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ లో వివిధ వాతావరణంగల భౌగోలిక ప్రాంతాలు, వైవిధ్యం గల పంటలు రైతులు సాగు చేస్తారని చెప్పారు. ఎరువుల వాడకంలో కూడా చాలా తేడా ఉంటుందన్నారు.దానికి భిన్నంగా ఈ ఖరీఫ్ సీజన్ నుండి ప్రభుత్వం రెండు ఎకరాలకు నాలుగు యూరియా, నాలుగు డిఎపి బస్తాలు మాత్రమే ఇస్తామంటున్నారని అన్నారు. అలాకాకుండా రైతుల అవసరాలను బట్టి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్పే యాప్ పనిచేయాలంటే స్మార్ట్ ఫోన్ ఉండాలని,నెట్ ఉండాలని,వాడటం తెలియాలన్నారు. గ్రామీణ పేద రైతులకు, కౌలు రైతులకు ఇది అందరికీ సాధ్యం కాదాన్నారు.దీని కొరకు అధికారుల చుట్టూ తిరగాలని,వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడి రైతులకు ఎరువులు దక్కుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. యాప్ లో ఎరువుల సరఫరా విధానాన్ని విరమించుకోవాలని, పాత విధానంలోనే ఎరువులు అమ్మకాలు సాగించాలని డిమాండ్ చేశారు.

# చింతలపూడి పట్టణ సుందరీకరణకు మరో మణిహారం

... ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి పనుల పరిశీలన.

ప్రజల ఆనందాల్లో భాగస్వాములమవుతున్నాం: బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు



ప్రజల ఆనందాల్లో భాగస్వాములయ్యేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న "రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచారంలో భాగంగా బుధవారం 6వ డివిజన్ సుంకర వారి తోటలో ఆయన పర్యటించారు.ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్న ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బడేటి చంటి హామీ ఇచ్చారు.రెండేళ్ల కూటమి పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతోందన్నారు.అబద్ధాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న వైసీపీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కూటమికే ఉందని అన్నారు.కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు మీరావలి, దాసరి ఆంజనేయులు, పూజారి నిరంజన్,మామిళ్ళపల్లి పార్థసారథి,పెద్దిబోయిన శివప్రసాద్,చోడే వెంకటరత్నం,రెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు

300మంది మహిళా భక్తుల తో బోనాల సమర్పణ

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు లాకుదిగువ కొత్తపేటలో కొలువై ఉన్న శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి వారి ఆలయ ఆవరణలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల సందర్భంగా ఈరోజు సుమారుగా 300 మంది మంది మహిళా భక్తులతో ఆషాడ అమావాస్య ను పురస్కరించుకుని బోనాల ఊరేగింపు పాలకొల్లు పురవీధుల గుండా పోతురాజులు, తీన్మార్, రథం, అనేక రకములైన మేల తాళములతో ఊరేగింపు జరిగినది అనంతరం నాలుగు వందల మంది భక్తులతో గుడి ఆవరణలో కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో జరిగినవి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు పూజా సామాగ్రితో పాటు రాగిశ్రీ చక్రం, ఇత్తడి హిండీ మరియు సారె, అమ్మవారి ప్రసాదం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వట్టం గణేష్, ఆలయ ధర్మకర్తలు బాసిన గుణేశ్వరరావు, బాసిన సత్యనారాయణ, కార్యదర్శి మానెం బసవరాజు, ఆనెం భాస్కరరావు, యఱ్ఱా శివాజీ, బొండపల్లి చంద్రశేఖర్,బాసిన మోహన్, మానెం రాము, కుర్మా గణేష్ , దొంతంశెట్టి నాగలింగేశ్వరరావు, రోబ్బి భాస్కరరావు తదితరులు పర్యవేక్షణలో జరిగినది.

# జగన్ రెడ్డి చౌకబారు రాజకీయాలు మానుకోవాలి: రెడ్డి అప్పలనాయుడు

ప్రజాభూమి ఏలూరు



.రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించి లా అండ్ ఆర్డర్‌ను విచ్ఛిన్నం చేయాలని జగన్ రెడ్డి చూస్తున్నారని ఆర్టీసీ జోన్-2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు. చెంచుల కాలనీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందని ఆరోపించారు.ఆక్వా రైతుల సమస్యలపై జగన్ రెడ్డికి మాట్లాడే హక్కు లేదని అన్నారు.ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం రూ.1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన జీవోను విడుదల చేసిందని తెలిపారు. ఆక్వా రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.వైసీపీ నేతలు గొడవలు, అల్లర్లు సృష్టిస్తూ పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సమస్యలు ఉంటే అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాలని జగన్ రెడ్డికి సూచించారు.ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, అల్లకల్లోలం సృష్టించే రాజకీయాలను మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో నగర అధ్యక్షులు వీరంకిపండు, నగిరెడ్డి కాశి నరేష్, రెడ్డి గౌరీశంకర్, సరిది రాజేష్, ఎఱ్ఱించి ధర్మేంద్ర, జనసేన రవి, వేముల బాలు, వాసా సాయి పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించాలంటూ రోడ్డుపై ధర్నా చేస్తున్న వీఆర్ఏలు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



ఏలూరులోతమ డిమాండ్స్ పరిష్కరించాలంటూ రెవిన్యూ శాఖ వి ఆర్ ఏ లు రోడ్డెక్కారు,బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వి ఆర్ ఏ లు ధర్నా నిర్వహించారు,వి ఆర్ ఎ లకు పే స్కెల్ అమలు పరచాలని,నామిని వి ఆర్ ఏ లను క్రమబద్దీకరించాలని,అర్హత ఉన్న వి ఆర్ ఏ లకు వి ఆర్ ఓ లుగా పదోన్నతి కల్పించసాలని వి ఆర్ ఏ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న వేతనం 10వేల 500 లు తో వి ఆర్ ఏ ల కుటుంబాలు అనేక ఆర్థిక,ఆరోగ్య సమస్యలను అధిగమించలేక పోతున్నామని వి ఆర్ ఏ లు ఆవేదన వ్యక్తం చేశారు,జిల్లా నలుమూలల నుండి వి ఆర్ ఏ లు పెద్ద ఎత్తున తరలి వచ్చి ధర్నా నిర్వహించారు.

# చట్టాల గురించి యువతకు అవగాహన ఉండాలి

– కామవరపుకోట జూనియర్ కాలేజ్‌లో అంతర్జాతీయ యువజన దినోత్సవ సదస్సు

– ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి,కామవరపుకోట



చట్టాల గురించి యువత అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కామవరపుకోటలోని శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీలక్ష్మి మాట్లాడుతూ చట్టం గురించి యువతకు తెలియాలనే అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత మారుతున్న సమాజంలో యువత సోషల్ మీడియా వేదికలకు, ప్రేమలకు ఆకర్షితులు కాకుండా ఉంటూ చదువుతో పాటు భవిష్యత్తు పట్ల ఒక స్పష్టమైన లక్ష్యం కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే యువత ఎలాంటి కేసుల్లోనూ చిక్కుకోకూడదని.. అలాగే డ్రగ్స్, ర్యాంగిగ్ లాంటి పెడధోరణులకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థినిలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయంలో అవగాహన కలిగి ఉండడంతో పాటు తమను ఎవ్వరూ ఇబ్బంది పెడుతున్నా, వేధిస్తున్నా ధైర్యంగా తల్లిదండ్రులు లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే కోర్టు కేసుల్లో ఎవరో ఒకరు విజయం సాధిస్తే.. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటే ఇరు పార్టీలు గెలిచినట్లే అవుతుందన్నారు. అలాగే విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి జడ్జ్‌ల విధుల గురించి వివరించారు.తడికలపూడి ఎస్.ఐ వల్లీ పద్మ మాట్లాడుతూ యువత సైబర్ క్రైం, డ్రగ్స్, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాలో చెడు వీడియోలకు ఎడిక్ట్ కాకూడదని.. సోషల్ మీడియా వల్ల మంచి, చెడు రెండూ ఉన్నాయని.. మంచికి మాత్రమే దానిని ఉపయోగించాలన్నారు. యుక్త వయస్సులో చెడు స్నేహాలు, ప్రేమలు, ఆకర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కొన్ని హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి ఎస్.ఐ విద్యార్థులకు వివరించారు. గంజాయి రవాణా – 1976 , ఫైనాన్షియల్ సైబర్ క్రైం – 1930, పోలీస్ హెల్ప్‌లైన్ – 112, చైల్డ్ హెల్ప్‌లైన్ – 1098 నెంబర్లకు ఫోన్ చేస్తే ఆపద నుంచి రక్షించుకోవచ్చన్నారు. సీనియర్ అడ్వకేట్, మాస్టర్ ట్రైనర్ పి. రత్నరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సమాన తెలివితేటలే ఉంటాయని.. ఎవరు అయితే ఎక్కువ కష్టపడి జ్ఞానం పెంచుకుంటారో వారే మంచి అవకాశాలు అందిపుచ్చుకుంటారన్నారు. లోక్ అదాలత్ న్యాయ సలహాల కోసం 15100 హైల్ప్ లైన్ నెంబర్లో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, వీఆర్వో అహ్మద్, కాలేజ్ ప్రిన్సిపాల్ సీహెచ్. వేణుగోపాల్, ఎస్. ఉత్తమ్ గోపాల్, చింతలపూడి బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి నాగేంద్ర ఫణిదీప్, పీఎల్‌వీస్ వీరమళ్ల మధు, నిజాపరపు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామి వారి దేవస్థానం లో వైభవంగాతిరునక్షత్రోత్సవములు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామివారిదే అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి వారి దేవస్థానం లోవస్థానం లో శ్రీగోదానాచ్చియార్ తిరునక్షత్రోత్సవములు వైభవముగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మూడవ రోజు ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి అమ్మవారికి పంచామృతములతో స్నపన తిరుమంజనం చేసి విశేషంగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు శ్రీమాన్ చక్కా సుభాష్ చంద్ర ఆర్య దంపతులు కైంకర్యం చేయగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్, మరియు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఆహ్లాదానికి చిరునామాగా పార్కుల అభివృద్ధి-మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పట్టణ ప్రజలు కుటుంబ సమేతంగా ఆనందంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేలా పార్కులను ఆరోగ్యకరమైన వాతావరణంతో సుందరీకరిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణ అభివృద్ధిలో భాగంగా కోట్లాది రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను రాత్రి వరకు కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.పట్టణంలోని నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, డాక్టర్ అబ్దుల్ కలాం ఉద్యానవనం, మున్సిపల్ కొత్త కుళాయి చెరువు గట్టు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పార్కులు, చెరువు గట్టు ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. చిన్నారులు, యువత, వృద్ధులు కుటుంబ సభ్యులతో కలిసి సేదతీరేలా ఉద్యానవనాలను తీర్చిదిద్దుతున్నామన్నారు."పాలకొల్లు పట్టణానికి కొత్త రూపు తీసుకురావాలన్నదే లక్ష్యం. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు. నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలి. ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి" అని అధికారులను ఆదేశించారు.పట్టణంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలకు ఉపయోగపడే శాశ్వత నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.యూ కబర్ది,పెచెట్టి బాబు, జీవి,జక్కంపూడి కుమార్,పొట్నూరి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.ద

# అమ్మపాలెం అభివృద్ధికి నూతన అధ్యాయం.

రోడ్డుతో పాటు మనసులు గెలిచిన ఎమ్మెల్యే....

ప్రజాభూమి ప్రతినిధి చింతలపూడి

రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అమ్మపాలెం గ్రామం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. మద్యపాన నిషేధ గ్రామంగా రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్న అమ్మపాలెంలో బుధవారం రూ.1.94 కోట్లతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు పనులకు చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు అమ్మపాలెం పంచాయతీకి రెండేళ్లలో రూ.2.91 కోట్ల నిధులుఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మపాలెం గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. గత రెండేళ్లలో గ్రామానికి కేటాయించిన నిధుల వివరాలను ఆయన వెల్లడించారు.గ్రామంలో జజ రోడ్ల నిర్మాణానికి?50 లక్షలుపంచాయతీ భవన నిర్మాణానికి32 లక్షలు జవీ=ఖీ చెక్కుల ద్వార15 లక్షలునూతన దీ రోడ్డు1.94 కోట్లుఇదంతా కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, ఎన్డీయే కూటమి నాయకత్వానికి నిదర్శనం. మేము ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం" అని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో రోడ్ల జాలంనియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం టెండర్లు పిలిపించి ఒకటి రెండు రోడ్లు తప్ప మిగతా అన్ని రోడ్ల పనులు పూర్తి చేశామని అన్నారు. త్వరలోనే లక్కవరం నుంచి నిమ్మలగూడెం వరకు మరో రోడ్డుకు శంకుస్థాపన చేస్తానని, అమ్మపాలెం, కట్టపోదలవారిగూడెం గ్రామాల్లో ప్రతి వీధికి జజ రోడ్డు ఏర్పాటు చేశామని తెలిపారు. పంచాయతీ భవన నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి వస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త రోడ్డు మంజూరైనందుకు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూజివీడులో విద్యార్థుల సైకిల్ ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం నూజివీడు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా విద్యార్థుల సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. పీరయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు 300 మంది పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.స్థానిక గర్ల్స్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ చిన్న గాంధీ సెంటర్ వరకు కొనసాగింది. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ, జాతీయ సమైక్యత, దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలనుస్మరించుకుంటూ ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే. పీరయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ముఖ్యంగా యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యత, బాధ్యతాయుత పౌరసత్వ భావనలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.మున్సిపల్ ఆర్.ఓ. ఏవీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, దేశ సేవకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలనిసూచించారు.ఈ ర్యాలీలో మున్సిపల్ ఏఈ శ్రీ వంశీ అభిషేక్ గారు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ సంతోష్ గారు, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సైకిల్ ర్యాలీ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు వద్దు

**అభ్యంతరాలు, తప్పులుంటే ఆధారాలతో సరిచేసుకునే అవకాశం.**

**అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా విడుదలకు చర్యలు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బుధవారం కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన, బీజేపీ, బీఎస్పీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్లో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ కారణాలతో కొన్ని వివరాలను ఎనమాలిస్ (అనుమానాస్పద/వ్యత్యాసాలు ఉన్న వివరాలు)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎనమాలిస్‌గా గుర్తించినంత మాత్రాన ఓటు హక్కు కోల్పోయినట్లు కాదని స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలో లేదా ఈసీఐ నెట్, మొబైల్ యాప్ ద్వారా అవసరమైన వివరాలు, ఆధారాలు సమర్పించి సవరణకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.

**పలు అంశాలను ఎనమాలిస్‌గా గుర్తింపు:** ఓటరు జాబితాలో పేర్లు తప్పుగా నమోదై ఉండటం, తండ్రి--పిల్లల వయసు మధ్య వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉండటం, తాత--మనవడి మధ్య వయసు వ్యత్యాసం 40 సంవత్సరాలలోపు ఉండటం, అన్నదమ్ముల మధ్య వయసు వ్యత్యాసం తొమ్మిది నెలల కంటే తక్కువగా ఉండటం వంటి అంశాలను ఎనమాలిస్‌గా గుర్తించినట్లు అధికారులు వివరించారు. అదేవిధంగా మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవారి వివరాలను పరిశీలించి సంబంధిత జాబితాల్లో చేర్చినట్లు తెలిపారు. ముసాయిదా జాబితాలో ఓటు లేకపోయినా సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో, అధికారుల కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

**18,845 మందికి ఎనమాలిస్ గుర్తింపు:** కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 18,845 మంది ఓటర్ల వివరాలను ఎనమాలిస్‌గా గుర్తించగా, 17,881 మందికి నోటీసులు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే 2,200 మందికి పైగా నోటీసులు అందించినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తమ ఓటు హక్కును కొనసాగించుకునేందుకు అవసరమైన వివరాలు, ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు.

**అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయవచ్చు:** బతికి ఉన్నప్పటికీ ముసాయిదా జాబితాలో పేరు లేకపోవడం, మృతుల జాబితాలో పేరు చేర్చడం, గతంలో రెండు చోట్ల ఓటు ఉండి ప్రస్తుతం రెండు చోట్లా తొలగించడం తదితర అంశాలపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అటువంటి సమస్యలు ఎదురైన ఓటర్లు తమ పరిధిలోని ఓటర్ల నమోదు అధికారి (ఈఆర్ఓ ), సహాయ ఓటర్ల నమోదు అధికారి (ఎఈఆర్ఓ) లేదా బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ ) ను సంప్రదించి అవసరమైన ఆధారాలతో అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఓటర్లు తమ బూత్ పరిధిలోనే సంబంధిత అధికారులను సంప్రదించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా వచ్చిన నోటీసులపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిర్దేశిత సమయంలో ఆధారాలు సమర్పించి తమ వివరాలను సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.

## ఎనమాలిస్ సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవాలి

**ఎస్ఐఆర్ నోటీసులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన**

**ఎంపీడీవో ఏ. రాజు.**



**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా గుర్తించిన ఎనమాలిస్ (తేడాలు, అసమానతలు) సమస్యలను ప్రజలు సకాలంలో పరిష్కరించుకోవాలని ఆలమూరు ఎంపీడీవో, ఏఈఆర్ఓ అధికారి ఏ. రాజు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని పినపల్ల, పెద్దపల్ల, నర్సిపూడి, సందిపూడి గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో ఎనమాలిస్ గుర్తించిన వారికి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో అధికారులు ప్రత్యేకంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఎంపీడీవో ఏ. రాజు అధికారులతో కలిసి నోటీసులు అందుకున్న ఓటర్ల వివరాలను పరిశీలించి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో వ్యత్యాసాలు ఉండటం, ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉండటం, ఇతర వివరాలతో పోల్చినప్పుడు తేడాలు కనిపించడం వంటి అంశాలను ఎనమాలిస్‌గా గుర్తిస్తారని అధికారులు తెలిపారు. ఎనమాలిస్ నోటీసు అందడం అంటే సంబంధిత వ్యక్తి తప్పు చేసినట్లు కాదని, ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను నిర్ధారించి, అవసరమైతే సరిచేసేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ. రాజు మాట్లాడుతూ, ఎనమాలిస్ నోటీసులు అందుకున్న ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తమ ఓటరు వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించుకుని, అవసరమైన ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించి సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల కుటుంబానికి ఎమ్మెల్యే సత్యానందరావు అండ

**సోషల్ మీడియాలో వచ్చిన వీడియోపై స్పందన, తక్షణ సాయం అందజేత.**

**విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



అవిడి గ్రామంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధ దంపతుల కుటుంబానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అండగా నిలిచారు. గోటేటి రామమూర్తి కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలపై సోషల్ మీడియాలో వచ్చిన వీడియోకు ఎమ్మెల్యే స్పందించారు. స్థానికంగా అందుబాటులో లేకపోయినప్పటికీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు హుటాహుటిన అవిడి గ్రామంలోని గోటేటి రామమూర్తి ఇంటికి చేరుకుని కుటుంబ పరిస్థితిని పరిశీలించారు. ఎమ్మెల్యే సత్యానందరావు తనవంతుగా ఆర్థిక సాయం అందించడంతో పాటు వృద్ధ దంపతులకు అవసరమైన పూర్తి వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కుటుంబానికి తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కరెంట్ లైన్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు. అలాగే కుటుంబంలోని ఇద్దరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, కుటుంబంలోని ఇద్దరికీ పెన్షన్లు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సమస్యను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన యువకులను ఆయన అభినందించారు. వృద్ధ దంపతుల సమస్యను వేగంగా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ డీఈ, తహసీల్దార్, ఆర్డీఓ తదితర అధికారులతో ఎమ్మెల్యే సమన్వయం చేసి చర్యలు చేపట్టడంపై స్థానికులు, నెటిజన్లు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే స్పందించిన తీరుతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైందని వారు పేర్కొన్నారు

## పుస్తకం పఠనం మంచి నడవడికను నేర్పుతుంది

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



జాతీయ గ్రంథాలయ దినోత్సవం పురస్కరించుకుని తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తకం హస్త భూషణం కారాదని, పుస్తకాలు మనకు మంచి నేస్తాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ అన్నారు. చిన్న వయస్సు నుండే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా జ్ఞానం సంపాదించవచ్చని తెలిపారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ, అబ్దుల్ కలాం ఇలా ఎవరి చరిత్రను చూసిన వారు అనేక పుస్తకాలను గ్రంథాలయాలకు వెళ్లి చదివి జ్ఞానాన్ని సంపాదించిన వారేనని ఈ సందర్భంగా తెలిపారు. గ్రంథాలయాలు మనలను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వారిగా మార్చుతాయని తెలిపారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు కరుణ, విజయ్, సలోమి, తేజస్విని, గంగారత్నం, సాయి, ప్రసన్న, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



దేశభక్తి భావాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా--తిరంగా యాత్ర'లో భాగంగా కొత్తపేటలో బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి తిరంగా యాత్రను బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్ర కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ నుంచి కమ్మిరెడ్డిపాలెం వరకు సాగింది. జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ గనిశెట్టి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన శిల్పి రాజ్‌కుమార్ ఉడయార్, కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు సందీప్ ముఖ్య అతిథులుగా పాల్గొని యాత్రను ప్రారంభించారు. కాంతిభారతి విద్యాసంస్థల విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకంతో పాటు 'వందేమాతరం' నినాదాలతో యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు, మండల ఇన్‌చార్జి అయినవిల్లి సత్తిబాబు గౌడ్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోటిపల్లి దామోదర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి రఘురాం, వేణుగోపాల్, యువమోర్చా జిల్లా కార్యదర్శి కిరణ్ తేజ్, మండల ప్రధాన కార్యదర్శి కోటిపల్లి సుబ్రహ్మణ్యం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేడపాటి వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు గూడవల్లి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యం సత్యనారాయణ, కుమ్మర శాలివాహన కన్వీనర్ దొడ్డిపట్ల శ్రీనివాస్, కూటమి నాయకులు చోడపనీడి భాస్కరరావు, విళ్ల వీరమారుతి ప్రసాద్, చిక్కం హనుమంతు, బీర ఇస్సాక్, దోనబోయిన రమణ తదితరులు, బీజేపీ శ్రేణులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జేసీబీతో ఇల్లు కూల్చివేతపై సమగ్ర విచారణకు డిమాండ్

**రౌడీషీటర్ పేరు ఎఫ్ఐఆర్‌లో ఉన్నా అరెస్ట్ ఎందుకు చేయలేదన్న చిర్ల జగ్గిరెడ్డి.**

**బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం.**

**ప్రజాభూమి ప్రతినిధి కొతపేట.**



కోర్టులో స్థల వివాదం కొనసాగుతుండగానే పేద కుటుంబం నివసిస్తున్న ఇంటిని జేసీబీతో కూల్చివేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. రావులపాలెం మండలం కొత్తకాలనీ, సోమసుందర్ రెడ్డి నగర్‌లో బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం కుటుంబానికి తక్షణ సాయంగా రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. సత్యవతి అనే మహిళకు గతంలో ఇంటి పట్టా మంజూరైందని, ఆ పట్టా ఆధారంగా కుటుంబం సుమారు నాలుగున్నరేళ్లుగా అక్కడ నివాసం ఉంటూ ఇంటిని నిర్మించుకుని విద్యుత్ కనెక్షన్ తీసుకుని బిల్లులు చెల్లిస్తూ జీవిస్తోందని జగ్గిరెడ్డి తెలిపారు. అయితే అదే స్థలానికి సంబంధించి సివిల్ కోర్టులో వివాదం కొనసాగుతోందని, స్థలం ఎవరిదనే విషయాన్ని న్యాయస్థానమే తేల్చాల్సి ఉందన్నారు.

**కోర్టు వివాదం ఉండగానే ఇల్లు ఎలా కూల్చివేశారు?:** న్యాయస్థానంలో వివాదం కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కొందరు వ్యక్తులు జేసీబీతో వచ్చి ఇంటిని కూల్చివేయడం తీవ్ర దౌర్జన్యానికి నిదర్శనమని జగ్గిరెడ్డి ఆరోపించారు. ఇంట్లో బాలింతతో పాటు కుటుంబ సభ్యులు ఉన్న సమయంలో వారికి బయటకు వెళ్లేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా ఇల్లు నేలమట్టం చేయడం అమానుషమన్నారు. చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా, నోటీసులు ఇవ్వకుండా ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసే అధికారం ఎవరికుందని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ఉంటే నిబంధనల ప్రకారం నోటీసులు, చట్టపరమైన ప్రక్రియ, అవసరమైతే ప్రత్యామ్నాయ వసతి వంటి చర్యలు ఉండాలని పేర్కొన్నారు.

**ఎఫ్ఐఆర్‌లో రౌడీషీటర్ పేరు ఉన్నా అరెస్ట్ ఎందుకు లేదు:** ఇల్లు కూల్చివేస్తున్న సమయంలో బాధితులు 100కు ఫోన్ చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీని అక్కడి నుంచి తరలించినట్లు జగ్గిరెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్‌లో రౌడీషీటర్ పేరు కూడా చేర్చినట్లు చెబుతున్నారని పేర్కొన్నారు."ఎఫ్ఐఆర్‌లో పేరు ఉన్న వ్యక్తిపై చర్యలు తీసుకోవడానికి ఇంకా ఎన్ని గంటలు కావాలి? ఘటనకు ఉపయోగించిన జేసీబీని సీజ్ చేశారా? నిందితులను ఎందుకు అరెస్ట్ చేయలేదు?" అని పోలీసులను ప్రశ్నించారు.

**పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టాలి:** ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇల్లు కోల్పోయిన కుటుంబానికి తక్షణ సహాయం అందించడంతో పాటు ఘటనకు బాధ్యులైన వారిని చట్ట ప్రకారం విచారించి శిక్షించాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే బాధిత కుటుంబంతో కలిసి పోలీస్ స్టేషన్ వద్ద న్యాయం కోసం పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

డీఎస్సీ పరీక్షల ఫలితాలు, శాంతిభద్రతలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని టీడీపీ శ్రేణులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని కొత్తపేట మండల టీడీపీ సమావేశం పిలుపునిచ్చింది. మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ అధ్యక్షతన బుధవారం కొత్తపేటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించినప్పటికీ అక్రమాలు జరిగాయంటూ వైసీపీ నేతలు రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు నిర్వహిస్తూ నిరుద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి చిన్న సంఘటనకు కులాలు, వర్గాలను ఆపాదిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిరంతరం కృషి చేస్తున్నారని, అయినప్పటికీ వైసీపీ నేతలు ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మండలంలో చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఇప్పటికే 51 శాతం పూర్తయిందని సమావేశంలో వెల్లడించారు. మిగిలిన కార్యక్రమాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించేలా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన తిరంగా యాత్రలో టీడీపీ శ్రేణులు జాతీయ జెండాలను చేతబూని జాతీయ సమగ్రతను చాటుతూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కముజు గంగాధర్‌రావు, పల్లి ఏసు, బూసి భాస్కర్‌రావు, యూనిట్ ఇన్‌చార్జిలు విళ్ల మారుతి, చప్పిడి ప్రసాద్, చోడపనీడి భాస్కరరావు, కముజు శ్రీనివాసరావు, తమ్మన సాయి ప్రసాద్, సాదే శ్రీనివాస్, బండారు వీరబాబు, బీర ఇసాక్, బూసి వెంకటరమణ, ముద్రగడ పణి, కాశీ రాజు, బండిరాజు, కడియం భాస్కరరావు, గొలకోటి శ్రీనివాస్‌రావు, ఇళ్ళ రాము, నక్క విజయ్, అద్దంకి చంటిబాబు, జక్కంశెట్టి చంటి, బయ్యే రాంబాబు, చీకట్ల అబ్బు, చిక్కం హనుమంత్, సలాది లక్ష్మణరావు, బైరిశెట్టి వీర్రాజు, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, మహ్మద్ షరీఫ్, బూల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## కాకినాడ తీరప్రాంత రక్షణకు కేంద్రం కీలక చర్యలు

**ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్న కు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం**

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**



సముద్ర మట్టం పెరుగుదల, తీరప్రాంత కోత, తుఫాన్లు, వరదలు వంటి వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయ అధ్యయనాలు, పర్యవేక్షణ చర్యలు చేపడుతోందని కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ మంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు. ఈ అంశంపై బుధవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 36.2 శాతం తీరరేఖ కోతకు గురవుతుండగా, 37.8 శాతం స్థిరంగా, 26 శాతం తీరరేఖ సముద్రం వైపు విస్తరిస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడించినట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో తుఫాన్లు, రుతుపవన వరదలు, సముద్ర మట్టం పెరుగుదల, తీవ్ర వాతావరణ పరిస్థితులు తీర కోతకు ప్రధాన కారణాలుగా గుర్తించామని, ఏపీలో ప్రకాశం, కృష్ణా, శ్రీకాకుళం జిల్లాలను తీర ప్రమాదాలకు సాపేక్షంగా అధికంగా గురయ్యే ప్రాంతాలుగా, అలాగే యానాం, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు తీర ప్రాంతాలను పలు రకాల తీర ప్రమాదాలకు అధికంగా గురయ్యే ప్రాంతాలుగా గుర్తించామని ముఖ్యంగా కాకినాడ తీరప్రాంత రక్షణకు సంబంధించి కేంద్రం కీలక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు షోర్ లైన్ మేనేజ్మెంట్ ప్లాన్ సిద్ధం చేయడంతో పాటు కాకినాడ, విశాఖపట్నం తీర రక్షణ పనులకు సంబంధించిన రెండు డిపిఆర్ లను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ సహా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ప్రజల భద్రత, తీరప్రాంత పరిరక్షణకు శాస్త్రీయ ఆధారిత చర్యలు మరింత బలోపేతం కావడానికి ఈ చర్యలు దోహదపడనున్నాయని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**వివరాల కోసం కాల్ చేసినా స్పందించని లైన్మెన్**

**ప్రజా భూమి ప్రతినిధి చింతలపూడి.**



చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన గాలంకి నాగేష్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఎర్రగుంటపల్లికి చెందిన విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ రమేష్‌ను పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆయన ఫోన్ కాల్‌కు స్పందించలేదని సమాచారం.అసలు నాగేష్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? ప్రమాద సమయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి ఎలా ఉంది? ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు ఏమైనా విచారణ చేపట్టారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.ఈ ఘటనపై చింతలపూడి ఎలక్ట్రికల్ ఏఈని వివరణ కోరగా, ఆయన ప్రమాదానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## ఫోటోగ్రఫీలో మెలకువలు నేర్పిన కెనన్ కంపెనీ ప్రతి నిధులు

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**




ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో పాలకొల్లు ఏరియా ఫోటో ఽ వీడియో గ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహణలో నేడు పాలకొల్లు పట్టణంలోని లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు పాలకొల్లు పరిసర ప్రాంతాల ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ నైపుణ్యం పెంచేందుకు మరియు కెమెరా వాడే విధానం కెమెరాల లో వివిధ రకాల సెట్టింగ్స్ గురించి ఫోటోగ్రాఫర్స్ కు తెలియజేయడానికి కేనన్ కెమెరా తయారీ కంపెనీవారు. ఫోటోగ్రఫీలో మెలకువలు ఫోటోగ్రాఫర్స్ కు నేర్పడం కోసం వర్క్ షాప్ మరియు ఉచిత కెమెరా సర్వీసింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.వరుణ్ కుమార్ రెడ్డికేనన్ స్టేట్ హెడ్ సారథ్యం వహింసాగ భోపాల్ కుమార్‌కేనన్ మెంటార్ కెమెరా గురించి కెమెరా దానికి ఫీచర్స్ గురించి లేటెస్ట్ టెక్నాలజీ ఉన్న కెమెరాలు ఎలా ఉపయోగించాలి దాంతో ఫోటో ఎలా తీస్తే ఎలా వస్తుంది అనే విషయాలు ఫోటోగ్రాఫర్ అర్థమయ్యేలా చాలా బాగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమానికి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు పెచ్చెట్టి శ్యాంబాబు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు క్యాపిటల్ రాజు, పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి పి . సూర్యచంద్రరావు తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు వై. గాంధీ మరియు పాలకొల్లు అసోసియేషన్ కార్యవర్గం పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో టిడిపి సర్వసభ్య సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి చింతలపూడి**



పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సోమవారం జంగారెడ్డిగూడెం పట్టణంలో స్థూపం దగ్గర ఉన్న ఎస్వీఎస్ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్‌లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని 29 వార్డుల్లో ఉన్న సమస్యలను ఆయా వార్డుల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలతో వార్డు వారీగా విడివిడిగా సమీక్షించారు.ప్రతి వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యలపై కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ టిడిపి నాయకులు, వివిధ వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంటలో ఎల్ వో సి అందించిన మంత్రి

**ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు**



నూజివీడు పట్టణానికి చెందిన ఎ,సుందరీ మెరుగైన వైద్యానికి సుమారు.రూ. 1.46.766విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ వో సి చెక్కును,మరియు ప్రగడవరం గ్రామానికి చెందిన ఆర్, శ్రావణి మెరుగైన వైద్యానికి సుమారు.రూ. 4.54.993లక్షల ఎల్ వో సీ చెక్కును ఇరువురికి సుమారు.6లక్షల చెక్కులను అందజేసిన మంత్రివర్యులు కొలుసు పార్థసారథి. మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవని వంటిదని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని. కాని కూటమి ప్రభుత్వంలో నూజివీడు నియోజకవర్గములో ఇప్పటి వరకూసుమారు.రూ15 కోట్లు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులుఅందించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని మెరుగైన వైద్యం కోసం మెరుగైన వైద్య పరికరాల ఏర్పాటుకు వేలకోట్ల ఖర్చు చేసిందని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యంఅందుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య భద్రతతో సంతోషంగా ఉన్నారన్నారు. ఎల్ వో సి అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు అడిగిన వెంటనే మా బాధను మా ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని గంటల వ్యవధిలో మెరుగైన వైద్యానికి సుమారు. రూ. 6లక్షలు అందించిన మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని ఇరుకుటుంభాలుతమ కృతజ్ఞతను హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 13 ఆగష్టు 2026


## ఘనంగా చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధిలో ని తరిమెల గ్రామంలో బుధవారం చౌడేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి విగ్రహం గ్రామ పురవీధుల గుండా డప్పుల వాయిద్యాలు మధ్య అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు అమ్మవారి దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## అర్హత కలిగిన ఓటర్ల పేర్లను తొలగించడం సరికాదు - అధికారులను సూచించారు

### సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్



ప్రజాభూమి శింగనమల

శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ గార్లదిన్నె మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ప్రస్తుతం ఎస్ ఐ ఆర్ జరుగుతున్న ఓట్ల వెరిఫికేషన్ ప్రక్రియపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నోటీసుల పేరుతో అర్హత కలిగిన ఓటర్ల పేర్లను తొలగించడం సరికాదని స్పష్టం చేశారు. చనిపోయిన వారు లేదా అనర్హుల ఓట్లను తొలగించడంలో ఎవరికీ అభ్యంతరం లేదని, కానీ అర్హత ఉండి సరైన ధృవపత్రాలు లేని కారణంతో ఎవరి ఓటూ తొలగించరాదని తేల్చిచెప్పారు. కుల ధృవపత్రాలు (క్యాస్ట్ సర్టిఫికెట్లు), ఇళ్ల పట్టాలవంటి అర్హతకు కావలసిన పత్రాలు ప్రభుత్వమే జారీ చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కాబట్టి, బి.ఎల్.ఓ. ల ద్వారా అర్హులైన వారి ఇళ్లకు వెళ్లి, వారికి కావలసిన పత్రాలను అందజేసి ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని తహసీల్దార్‌కి గట్టిగావిజ్ఞప్తిచేశారు.ఇందులో భాగంగాబండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నారాయణ రెడ్డి, సినియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,గార్లదిన్నె మండల అధ్యక్షులు ఎల్లా రెడ్డి, శింగనమల నియోజకవర్గ బూత్ కన్వీనర్ ఓబిరెడ్డి , గార్లదిన్నె మండలం బూత్ కన్వీనర్ సుంకిరెడ్డి గ, మరియు కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది,

## అక్టోబర్ 23వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహణ

### - : జేఎన్టీయూలో ముందస్తుగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, ఎన్టీఆర్ ఆడిటోరియం వద్ద ముందస్తుగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జేఎన్టీయూలో ఆడిటోరియం వద్ద, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ముందుగానే పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సిఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సీనియర్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొంటారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకి అనుగుణంగా ఉన్న స్థానిక అవకాశాలను ప్రదర్శించడం, పెట్టుబడి అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం, మరియు ప్రాంతీయ ఎంఎస్ఎంఈలు మరియు పరిశ్రమలను జాతీయ మరియు ప్రపంచ భాగస్వాములతో అనుసంధానించడం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ దిలీప్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో డా.ఆర్ హాఫీజ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికముగా తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా కె.వెంకటేశ్వర్లు



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికముగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా కె.వెంకటేశ్వర్లు రోగులకు అందుచున్న సేవల్ని. పై ఆరా తీశారు ఈ సందర్భంగా వైద్యాధికారి తో మండల పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో విధిగా ప్రతి బుధవారం మరియు శనివారం గర్భవతులు , చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, అమలులో ఉన్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రముల పురోగతిని సమీక్షించడమైనది. కాల్స్ ద్వారా ఆరోగ్య కేంద్రం నకు వచ్చే రోగుల నుంచి తీసుకొనే పాజిటివ్ పర్సెప్షన్ లో పురోగతి సాధించాలని సూచించడమైనది. పి హెచ్ సి పని తీరును నిర్ణయించే 21 రకాల ఇండికేటర్స్ ను సమీక్షించి సిబ్బంది హాజరు విషయంలో 100% నమోదు కావాలని ,చీజణ జణ కార్యక్రమం యొక్క పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డా మనోజ్ మరియు పి హెచ్ సి వైద్యాధికారి డా శంకర్ నాయక్ సిబ్బంది జయలలిత, నల్లప్ప తదితరులు పాల్గొనడమైనది

## శింగనమల లో ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి బుధవారం పుట్టినరోజు సందర్భంగా అమ్మవారీ కి ప్రత్యేక అలంకరణ తో దర్శనమివ్వడం జరిగింది దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## రాయదుర్గం ఎడారీకరణ నివారణకు రూ.150 కోట్ల ప్రత్యేక నిధులు కోరిన ఎంపీ అంబికా, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ

### -కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్కు వినతిపత్రం



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణను నివారించేందుకు రాబోయే మూడేళ్లలో ఉపాధి హామీ పథకం కింద రూ.150 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుతో కలిసి బుధవారం ఢిల్లీలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాయదుర్గం ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణ పరిస్థితిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మాల్యం నుంచి దర్గా హొన్నూరు వరకు దాదాపు 20 వేల ఎకరాల విస్తీర్ణంలో ఇసుకమేటలు, ఇసుక దిబ్బలు విస్తరించాయని, ఎడారీకరణ కారణంగా రైతులు, స్థానికప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. దక్షిణ భారతదేశంలోనే ఎడారి ఛాయలు వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో రాయదుర్గం ఒకటిగా మారుతోందని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో 2017లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎడారి నివారణకు కొన్ని చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎడారీకరణ విస్తృతి పెరుగుతున్న నేపథ్యంలో మరింత సమగ్రంగా, శాస్త్రీయ పద్ధతుల్లో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇటీవల ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం రాజస్థాన్లోని ఎడారి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ చేపట్టిన ఎడారి నివారణ చర్యలను అధ్యయనం చేసిందని తెలిపారు. రాయదుర్గం ప్రాంతంలో ఎడారీకరణను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆ బృందం పలు సిఫార్సులు చేసిన విషయాన్ని కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాధారణ ఉపాధి హామీ నిధులతో ఇంతటి విస్తృతమైన ఎడారి నివారణ కార్యక్రమాలను చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల రాబోయే మూడేళ్లకు ప్రత్యేకంగా రూ.150 కోట్ల నిధులు కేటాయించాలని ఎంపీ కోరారు. ఈ నిధులు అందుబాటులోకి వస్తే ఇసుకమేటలు, ఇసుక దిబ్బల విస్తరణను నియంత్రించడంతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో ఎడారి నివారణ చర్యలు చేపట్టి రైతులు, ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించవచ్చని వివరించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తిపై కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారు. ఎడారి నివారణకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి, త్వరలోనే తగిన సమాచారం అందజేస్తామని హామీ ఇచ్చారు. రాయదుర్గం ప్రాంతాన్ని ఎడారీకరణ బారి నుంచి కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. రైతులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించే వరకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## నవ భారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

### -లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి - అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట





ప్రజాభూమి, హిందూపురం టౌన్

నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని స్థానిక అదనపు జూనియర్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, దేశానికి యువత వెన్నెముక వంటి వారన్నారు. యువత మంచి ఆలోచనలతో ముందుకెళ్లి భారతదేశంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కోసం ఉపయోగించాలన్నారు. డ్రగ్స్, ర్యాగింగ్ వంటి వాటి జోలికి వెళ్లకుండా ఉత్తమ పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ల ద్వారా కాలాన్ని వృధా చేయకుండా విజ్ఞానవంతుల, ఆదర్శ పురుషుల పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో గొప్పదని, మంచి నిర్ణయాల ద్వారా ముందుకు వెళితే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. యువతను మంచి ఆలోచనల వైపు దృష్టిసారించేలా ప్రేరణ కల్పించి వారిలో ఉన్న శక్తిని వెలికి తీసి భారతదేశ నవనిర్మాణంలో భాగస్వాములు కావాలన్న ప్రధాన ఉద్దేశంతో యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థి దశలోని చట్టాలపై అవగాహన పెంచుకొని మన చుట్టూ ఉన్న వారందరికీ చట్టాలపై చైతన్యం తీసుకురావాలన్నారు.

చట్ట వ్యతిరేక పనులు చేసి కేసుల్లో ఇరుక్కుంటే చట్టరీత్యా శిక్షలకు గురికావాల్సి ఉంటుందన్నారు. ద్వారా యావత్ భవిష్యత్తు అంధకారమవుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి శేఖర్, న్యాయవాదులు సంతోషి కుమారి, రవిచంద్ర, నవేర, ఆశా, గురునాథ్, అనిత, అధ్యాపకులు హరినాథ్ బాబు, ధనలక్ష్మి, భార్గవి, వెంకటరమణ, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఐ.సి.ఎ.ఐ. నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన

### - : నిర్ణీత కాలవ్యవధిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థకు నూతన భవనాన్ని ఏర్పాటు చేసేందుకు మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. బుధవారం అనంతపురం నగరంలోని జేఎన్‌టీయూ మెయిన్ రోడ్డులోని సెరికల్చర్ కార్యాలయం సమీపంలో ఏపీఐఐసి ఆధ్వర్యంలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతంలో ఐసిఏఐ నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా అధికారులు, ఏపీఐఐసి అధికారులు, ఐసిఏఐ ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ నాగకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, ఏపీఐఐసి డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఐసిఏఐ ప్రతినిధులు తదితరులు స్థలాన్ని సందర్శించి, నూతన భవన నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం ఏపీఐఐసి ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్, పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఆధునిక పారిశ్రామిక మౌలిక వసతులతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీఐఐసి అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అనంతపురం నగరంలోని చిన్న పారిశ్రామికవేత్తలకు మెరుగైన పారిశ్రామిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. నూతన భవన నిర్మాణానికి అనువైన స్థల పరిశీలన జరగడం ద్వారా అనంతపురం నగరంలో వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక వృత్తిపరమైన సేవలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సాధ్యం

### -ట్రాఫిక్ సిగ్నల్స్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజల సహకారంతోనే పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించగలమని హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను బుధవారం నుంచి ప్రజల వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపర్చేందుకు సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ సర్కిల్ మీదుగా నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, దీంతో రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా వాహనదారులు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ సర్కిల్ మీదుగా ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని కమిషనర్ సూచించారు. సిగ్నల్ ఎరుపు రంగులో ఉన్నప్పుడు వాహనాలను నిలిపివేసి, ఆకుపచ్చ రంగు వచ్చిన తర్వాత మాత్రమే ముందుకు వెళ్లాలని తెలిపారు. సిగ్నల్స్‌ను ఉల్లంఘించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలే కాకుండా ఇతర వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. పాదచారులు సైతం రహదారి దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, వాహనాల రాకపోకలను గమనిస్తూ జాగ్రత్తగా రహదారి దాటాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కేవలం వాహనదారులే కాకుండా ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే పట్టణంలో సురక్షితమైన రాకపోకలు సాధ్యమవుతాయని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సిగ్నల్స్ పనిచేసే విధానంపై వాహనదారులు అవగాహన పెంచుకోవాలని కమిషనర్ కోరారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో అధికార యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులు, పాదచారుల భద్రతకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. సురక్షితమైన, క్రమబద్ధమైన హిందూపురం పట్టణ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజినీర్ మదన్‌మోహన్, సహాయ ఇంజినీర్లు జనార్ధన్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఎమ్మెల్యే అమిలినేని ఎకరాకు రూ లక్ష అదనపు పరిహారం హామీ!

### చాపిరి చెరువుకు నీళ్లు తెచ్చే కాలువ పనులకు భూసేకరణ అడ్డంకి తొలగించేలా చొరవ



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలోని చాపిరి గ్రామం చెరువుకు నీళ్లు అందించే 36-బీ ప్యాకేజీ కాలువ పనుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ పరిహారంతో పాటు తన సొంత నిధుల నుంచి ఎకరాకు రూ.1,00,000 అదనంగా అందిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హామీ బుధవారం ఇచ్చారు. చాపిరి చెరువుకు నీళ్లు చేరితే చాపిరి గ్రామంతో పాటు చుట్టుపక్కల అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు కూడా ఈ ప్రాజెక్టు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. కాలువ పనులు కేవలం మూడు కిలోమీటర్ల మేర మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ భూసేకరణ సమస్య కారణంగా పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. దీంతో ఆయన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి భూములు ఇచ్చేందుకు వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. భూములు ఇచ్చే రైతులు నష్టపోకుండా ప్రభుత్వం నుంచి మరింత మెరుగైన పరిహారం అందించేలా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరిహారంతో పాటు తన వంతుగా ఎకరాకు రూ.లక్ష అందిస్తానని ప్రకటించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. చాపిరి చెరువుకు నీరు చేరితే వేలాది ఎకరాల భూములు సస్యశ్యామలం కావడంతో పాటు, ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాలకు ఊరట లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు, అధికారులతో సమన్వయం చేసుకుని కాలువ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

### -విద్యార్థులకు బహుమతులు ప్రదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం హిందూపురంలోని ఎన్‌లైట్ కళాశాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ గాలి బద్రీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, నాణ్యమైన విద్య కోసం ఏఐఎస్ఎఫ్ 91 ఏళ్లుగా పోరాడుతోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్నా విద్యార్థులు తమ విద్యా హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రశ్నిస్తే అణచివేతకు పాల్పడటం సరికాదని, వారి ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వాలు గౌరవించాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైనఉచిత విద్య అందేలా విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థులను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు విద్యాసంస్థల పరిసరాల్లో నిఘా పెంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విజేతలకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అభి, గౌరీశంకర్, అర్జున్, దినేష్, వంశీ, అజయ్, లక్ష్మీనారాయణ, మోహన్, అభిలాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలో ప్రభుత్వం 22ఏ జీవో ఇచ్చారు గాని దానిలో సరైన క్లారిటీ లేదు- మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఆంధ్రప్రదేశ్లో జీ.వో.నెంబర్ 444. 445. 61. ఇచ్చారు గాని గైడ్ లైన్స్ పూర్తి క్లారిటీ లేదని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి కడప జిల్లా పోరుమామిళ్లలో ఆయన స్వగృహంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 22ఏ. కింద లక్షలాది ఎకరాలను నమోదు చేయడం జరిగింది. ఇందులో రిజిస్టర్ పట్టా భూములు. బ్యాంకులు ద్వారా వేలంలో కొనుగోలు చేసినవి. ఎక్స్ ఆర్మీ. భూములను. 20 సంవత్సరాల పైగా పట్టాలిచ్చి అనుభవంలో ఉన్న వ్యవసాయభూములను. పెట్టడం ద్వారా ఆన్లైన్లో కి ఎక్కక. ప్రభుత్వ పథకాలు అందడం లేదు. మరియు పిల్లల చదువు కోసం. పెళ్లిళ్ల కోసం ఆరోగ్యం సరిగా లేకపోతే. అమ్ముకో వాలన్నా ఆ పరిస్థితి లేదు అందువల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. తాసిల్దార్ ఆఫీస్ చుట్టూ. ఆర్డిఓ ఆఫీస్ చుట్టూ. కలెక్టర్ ఆఫీసుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతున్న ఏమి ప్రయోజనం లేదు. డీకేటి భూములకు గతంలో ఆన్లైన్ లో ఉన్నాను వారు బ్యాంకు ద్వారా క్రాప్ లోను తీసుకొని సంవత్సరాల తరబడి రెన్యువల్ చేసుకోవడం జరుగుచున్నది. కానీ ఇప్పుడు ప్రతి గ్రామంలోనూ. వన్ .బి. చాలామందికి. రావటం లేదు అందువల్ల బ్యాంకు వాళ్లు క్రాప్ లోను పూర్తిగా కట్టమని గట్టిగా అడుగుతున్నారు ఈ పరిస్థితి రాష్ట్రమంతా ఉన్నది. డి.కే.టి. భూములను ఆన్లైన్లో ఎక్కించే దానికి ప్రభుత్వ అనుమతి లేదని. రెవెన్యూ అధికారులు చెప్పుచున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవులలో గ్రామ నేతం. దేవాలయ భూములు. వర్ఫ్ భూములు. తప్ప ఇంకా ఇతర భూములకు ఈ జీవోలు వర్తించే పరిస్థితి కనపడటం లేదు.ఇది పార్టీలకు అతీతం గా. అందరికీ జరుగుతున్న ది. గతంలో ఉమ్మడి రాష్ట్రం లో జస్టిస్ సివి నాగార్జున రెడ్డి డబ్ల్యూ పి నెంబర్ 3052 26/2012. పూర్తి క్లారిటీగా అందరికీ వర్తించే విధంగా జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. కానీ ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదు. ఇప్పటికైనా రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని . ఆ జడ్జిమెంట్ ప్రకారం అమలు చేసి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే. 22.ఏ.లో భూములను తొలగించవల సిందిగా నాగార్జున రెడ్డి కోరారు.

## సి ఎస్ ఆర్ ఎం సి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దుస్తుల పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరి యల్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు కాశినాయన మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన రెడ్డి కొట్టాల, గొంటువా రిపల్లి, వరికుంట్ల, ఆర్.సి.యం. ప్రాథమిక పాఠశాలలైన గంగనపల్లె, కొండరాజు పల్లి పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 452 మంది విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం నూతన దుస్తులు ఉచితంగా పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థిని, విద్యార్థులు వాటిని సద్విని యోగపరుచుకోవాలన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా దుస్తులు, నోట్ బుక్ లు పంపిణీ చేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సి ఎస్ ఆర్ఎంసి ట్రస్ట్ సేవలు ప్రశంసనీయ మన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, నారాయణరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు లు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుక్క కాట్లపై అవగాహన

### - కుక్క కరిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి




ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2, జువాలజీ శాఖల ఆధ్వర్యంలో కుక్క కాట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ఉషశ్రీ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సాదిక్ బాషా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాదిక్ బాషా మాట్లాడు తూ.. కుక్క కాటు వల్ల రేబిస్ అనే ప్రాణాంతక వ్యాధి సోకే ప్రమాదం ఉందని, సరైన సమయంలో టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు.



కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడిగి, యాంటిసెప్టిక్ లోషన్ రాసి, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు యాంటీ రేబిస్ టీకాలు తీసుకోవాలన్నారు. కుక్కలను వేధించకూడదని, తెలియని, వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దూకుడుగా ఉండే వీధి కుక్కల గురించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జనార్దన్, కుమార్ రాజా, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఓటర్ల జాబితా సవరణ - కమిషనర్ ముందు హాజరైన ఓటర్లు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తనూజ ముందు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ ఒక్కొక్కరి నుండి ఓటర్ల జాబితాలో పేర్లు ఎందుకు మార్చారనే దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ఓటర్ల నుండి వివరాలు సేకరించి, అవసరమైన పత్రాలను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు లేకుండా సక్రమంగా నమోదు చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.ఓటర్లు తమ వద్ద ఉన్న ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు పత్రాలను అధికారులకు సమర్పించారు. పేర్లలో తప్పులు, అడ్రస్ మార్పు, వివాహం కారణంగా ఇంటి పేరు మార్పు వంటి వివరాలను కమిషనర్ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి జయంతి, వార్షికోత్సవ వేడుకలు

### అమ్మవారిని దర్శించుకున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం లో అమ్మవారి జయంతి, నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దివ్య దర్శనం చేసుకున్నారు.వేడుకల్లో భాగంగా పులివెందుల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు ఆలయానికి విచ్చేసి అమ్మవారి దివ్య దర్శనం పొంది, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

## ఎల్నినో ప్రభావంపై రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు



ప్రజాభూమి, సిద్ధవటం : సిద్ధవటం మండలం పొన్నవోలు, వెంకటాయపల్లి, జ్యోతి గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కే. రమేష్‌రెడ్డి నిర్వహించారు. ప్రస్తుత ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ తరఫున పలు సూచనలు, సలహాలు అందించారు. నీటి వినియోగాన్ని పొదుపుగా చేసుకోవడంతో పాటు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రస్తుతం వరి ప్రధాన పంటగా సాగవుతుండగా, వరి చిరుపొట్ట దశలో ఉన్నందున ఎకరాకు 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ కలిపి వేయాలని తెలిపారు. దీంతో మొక్కల్లో వ్యాధి నిరోధకత పెరగడంతో పాటు తెగుళ్ల ఉధృతి తగ్గి, నాణ్యమైన దిగుబడి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. వరిలో విత్తన శుద్ధి, కాలి బాటలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంటలను పరిశీలించగా నల్లి, పాముపొడ తెగుళ్లను గుర్తించినట్లు తెలిపారు. నల్లి నివారణకు ప్రొపర్‌గైట్ 2 మి.లీ. లీటర్ నీటికి, పాముపొడ తెగులు నివారణకు వాలిడామైసిన్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వై. ప్రభాకర్‌రెడ్డి, పట్టు పరిశ్రమ అధికారి రమణ, వీహెచ్ఏ హసీనా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితురాలికి ఎస్ఐ అండ

### - షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లోని సామాగ్రి దగ్ధం.. బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని ఇమామ్‌నగర్‌లో ఇటీవల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టానికి గురైన వెంకట సుబ్బమ్మను ఎస్ఐ తిరుపాల్ నాయక్ బుధవారం పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని బాధితురాలిని ఓదార్చి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎస్ఐ తిరుపాల్ నాయక్ మానవతా దృక్పథంతో స్పందించి, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయంగా బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులను అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎస్ఐ సేవా దృక్పథాన్ని పలువురు అభినందించారు.

## సమాజానికి ఆరోగ్యకరమైన యువతే వెన్నముక

### మత్తు - బారిన పడకండి : కళాశాలలో అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల
అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో (ఎస్ టి ఐ ఎస్) , హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత అధ్యక్షత వహించారు. ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, హెచ్ఐవి పై ఉన్న అపోహలు తొలగించుకొని అవసరమైనప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎస్ టి ఐ కౌన్సిలర్ బాదల్ వల్లి సుఖవ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని, ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకో వాలన్నారు. స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు సమాజానికి ఆరోగ్యకరమైన, ఆదర్శవంతమైన, శక్తివంతమైన యువతే వెన్నముక" అని అన్నారు. యువత తమ శక్తిని సమాజ అభివృద్ధికి వాడాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణ, మత్తు వల్ల కలిగే నష్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షలో సత్తా చాటిన పులివెందుల గర్ల్స్ హైస్కూల్

### జాతీయ ఉపకార వేతనంలో జిల్లా ఫస్ట్ - ఎస్. హిమశ్రీ

### 9 మంది విద్యార్థినుల ఎంపికతో పులివెందుల డివిజన్‌లో ఫస్ట్



ప్రజాభూమి,పులివెందుల
కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ ఉపకార వేతనాల పరీక్ష ఎన్ఎమ్ఎమ్ ఎస్ ఫలితాలు నిన్న విడుదలయ్యాయి. వైఎస్ఆర్ కడప జిల్లా నుండి మొత్తం 165 మందివిద్యార్థులు ఈ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. వీరిలో పులివెందుల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలవిద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పాఠశాల విద్యార్థిని ఎస్. హిమశ్రీ 141 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలిసాధించి సత్తా చాటింది.ఈ పాఠశాల నుండి హిమశ్రీ, హితశ్రీ, అనీలా, సహేరా, తన్మయి, హవీలా, మాధవి, భారతి, అక్షయలు ఎంపికయ్యారు. దీంతో పులివెందుల డివిజన్‌లో మొదటి స్థానం, జిల్లా స్థాయిలో మూడవ స్థానం నిలవడం విశేషం.తమ బాలికలు జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ చూపడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏసీ గంగిరెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

### బోనాలు ఎత్తుకుని వచ్చిన మహిళలు

### 6000 మందిభక్తులకు అన్నప్రసాద కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణములో బ్రాహ్మణపల్లి రోడ్డు సమీపంలో వెలసిన శ్రీ శ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవివారి జయంతి ,నాలుగవ వార్షికోత్సవం వేడుకలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ, నాలుగున్నర గంటలకు గణపతి పూజ అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం, విశేష తోమాల, పూల అలంకరణ కుంకుమార్చన మహా మంగళారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి అశేష



జన సమూహముగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. తెచ్చిన బోనాలతో అమ్మవారికి ప్రదక్షణ చేసి అమ్మవారికి బోనాలను సమర్పించారు. 11 గంటలకు మంగళ వాయిద్యాల మధ్య జ్యోతుల తో అమ్మవారి ఆలయం రాకరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరము భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి దివ్య దర్శనం పొంది ఆశీస్సులు అందుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకుఅమ్మవారి సన్నిధిలో సుమారు 6 వేల మందికి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల పట్టణంలోని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మచ్చా రాజేంద్రనాథ్, జొన్నా నారాయణ, టీచర్ అంకన్న, మామిడిశెట్టి ప్రసాద్, జొన్నా శ్రీనివాస ప్రసాద్, అగిశం శ్రీనివాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపీటీసీ కల్వకూరి రమణ




ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా కాశినాయన మండలం ఓబుళపురం దగ్గర ఉన్న వివేకానంద సేవాశ్రమంను కలవకూరి రమణ నాయుడు ఎంపిటిసి సందర్శించి ఆశ్రమ వ్యవస్థాపకులైన రామక్రిష్ణరెడ్డికి 10000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రమణనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలని ముఖ్యంగా ధనవంతులు సేవా కార్యక్రమంలో భాగస్థులు కావాలని తమ పిల్లలను కూడా సేవా మార్గంలో నడిపించాలని పేర్కొన్నారు.అదే విధంగా ఇంట్లో వృద్ధ వయస్సు ఉన్నటు వంటి తల్లితండ్రులను సరిగ్గా పట్టించుకోని ఈ రోజులలో రామక్రిష్ణ మరియు ఆయన సతీమణి తులసి సేవయే పరమావదిగా భావించి ఎంతోమంది వృద్ధులని చేరదీసి వారికి సేవ చేస్తున్నారని కొనియాడారు.

## ఇంటింటి ప్రచారంలో తెలుగుదేశం నాయకులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు గుండుమాల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు 17వార్డు 191, 192 వ బూత్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యనమల సుధాకర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు మడకశిర నియోజకవర్గ పరిశీలకులు మడకశిర పట్టణ అధ్యక్షులు నాగరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజా మరియు జనరల్ సెక్రెటరీ తిమ్మరాజు, క్లస్టర్ బేగార్లపల్లి రవి, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కే ఏ మారుతి టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్కే మంజునాథ్ టౌన్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జి.ఎస్ సురేష్ ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీరాములు, సంతోష్, 17వ వార్డు అధ్యక్షుడు బుల్లెట్ శంకర్ కో బూత్ ఇంచార్జ్ ఆటో బాబు ఏడవ వార్డు అధ్యక్షుడు రవి బూత్ ఇంచార్జ్ వైజాగ్ రమేష్ కో బూత్ ఇంచార్జ్ శ్రీకాంత్ 17వ వార్డు ఉపాధ్యక్షులు జట్కా నరసింహమూర్తి తలారి సోము, డీలర్ రవి, శివ డీలర్, రామలింగ డీలర్ ,సన్నీ రప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాకరాపేటలో బస్టాండ్ వున్నా.. ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు




ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట కూడలిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బద్వేల్, పోరుమామిళ్ల, గిద్దలూరు, విజయవాడ, వింజమూరు తదితర దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఈ బస్టాండ్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. బస్సుల కోసం పిల్లలు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి నిలువ నీడ లేకుండా రోడ్డుపైనే వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారడంతో పాటు పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ కన్యాకుమారిని వివరణ కోరగా.. భాకరాపేట కూడలి బస్టాండ్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. త్వరలో తాము ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## టీడీపీ బలోపేతానికి సమష్టి కృషి చేయాలి



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండల టీడీపీ అధ్యక్షుడు రాజశేఖర్ అధ్యక్షతన బుధవారం మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, డోర్ టు డోర్ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత చురుగ్గా తీసుకెళ్లడంపై పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు చర్చించారు. జగన్‌మోహన్ రాజు ఆదేశాల మేరకు ఓటర్ల చేర్పులు, మార్పులపై ప్రతి బూత్‌లో బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు సమన్వయంతో పనిచేసి పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవాలని నిర్ణయించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు నాగమణిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి దారపునేని రాజానాయుడు, సర్పంచ్ ఓబులయ్య, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వెంకటరమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, పార్లమెంట్ తెలుగు యువత పార్ల రాంప్రసాద్, పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, పెద హరి, వెలుగుపల్లి నారాయణరెడ్డి, వంతాటిపల్లి సుబ్బారెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ ఖాదర్‌బాషా, మేకనాపురం బాల, ఆకుల సుబ్బరాయుడు, కడపయపల్లె పాలకొండయ్య తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మానసాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై కను మలోపల్లె సమీపంలోని శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు నిర్వహించి, మూలవిరాట్ ఉత్సవ విగ్రహాన్ని భాజా భజంత్రీల నడుమ ఆలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ భక్తులు ప్రత్యేక కోలాటాలతో అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. కడప, మాధవరం తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు అందజేసి అన్నప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి




## ఇంటింటి కార్యక్రమంలో భారీ స్థాయిలో పాల్గొన్న టిడిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఆదేశానుసారం ఏర్పేడు మండల స్థాయి సమావేశం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో ఈరోజు కందాడ పంచాయతీ శివాలయం దగ్గర యూనిట్, క్లస్టర్, నాయకులు మరియు కార్యకర్తల తో జరిగింది, ఈ సమావేశంలో పార్టీ పటిష్టత గురించి,సర్ ప్రక్రియ గురించి, డోర్ టూ డోర్ కార్యక్రమం, హౌసింగ్ గురించి మరియు వితంతు పెన్షన్, రైతుల వ్యవసాయ భూములు ( ఫ్రీ హోల్డ్) గురించి కూలంకుషంగా చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు శివశంకర్ రెడ్డి గ్రంధాలయ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి క్లస్టర్స్ క్రిష్ణప్ప మొదలియార్, యూనిట్ ఇంచార్జెస్ బాబు నాయుడు,కేశినేని సుబ్రమణ్యం, రవి నాయుడు, సీతాపతి ఆచారి, గుడి మల్లం ఆలయ ఛైర్మన్ బత్తల గిరి నాయుడు, మోహన్ నాయుడు, సూరి నాయుడు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలిపిరి పోలీస్ స్టేషన్‌కు మన తిరుపతి ప్రెస్ క్లబ్ పుస్తకాల వితరణ

### మీడియా మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి పఠన అలవాటును ప్రోత్సహించడం, జ్ఞానాన్ని పెంపొందించడం మరియు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అలిపిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి పుస్తకాలను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, అడ్వకేట్ శ్రీ గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలపై వచ్చే పిటిషనర్లు, అలాగే పోలీసు సిబ్బంది తమకు లభించే ఖాళీ సమయాన్ని సెల్‌ఫోన్ వినియోగానికి కేటాయించకుండా, పుస్తక పఠనానికి కేటాయించాలని కోరారు. పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని, ఆలోచనా విధానం మెరుగుపడుతుందని, వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అలిపిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వి.ఎస్. రామ కిషోర్ మాట్లాడుతూ, పుస్తక పఠన అలవాటును ప్రోత్సహించాలనే ఆలోచనను మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆచరణలో పెట్టి పోలీస్ స్టేషన్‌కు పుస్తకాలను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తపసిమురళి రెడ్డి, గౌరవాధ్యక్షులు సుకుమార్ రాజు, అధ్యక్షులు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవికుమార్,వెంకట్రావు , సెక్రటరీ అనుపమ, కోశాధికారి గడ్డం కీర్తి, మేనేజర్ అనిల్ రాయల్, అభిసారిక, మధు, నాగ బాల తదితర మన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. చదవండి, నేర్చుకోండి ,ఆలోచించండి, ఎదగండి,పుస్తకాలు మనసులను వెలిగిస్తాయి జ్ఞానం సమాజాన్ని బలోపేతం చేస్తుంది

## కేసులు రాజీ చేసుకోవడం తోనే రాజమార్గం




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, మధ్యవర్తిత్వంతో కోర్టుల్లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల తక్షిదారుల ఇద్దరు విజయం సాధించినట్లేనని సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చని గూడూరు సీనియర్ సివిల్ జడ్జ్ రాజేష్ వెల్లడించారు . గూడూరు పట్టణంలోని కోర్టు హాల్ నుండి మెడియేషన్ డే సందర్భంగా జడ్జిలు అవగాహన ర్యాలీ నిర్వహించారు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ మాట్లాడుతూ మెడియేషన్ డే గురించి ప్రజలకు తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహించామని మధ్యవర్తిత్వం వల్ల ఎక్కువ రోజులు కోట్లు చుట్టూ కేసుల కొరకు తిరగకుండా తొందరగా రాజీ చేసుకోవడం వల్ల ఇద్దరు విజయం సాధించినట్లని అన్నారు భవిష్యత్తులో ఇద్దరు ఒకరికొకరు స్నేహపూర్వకంగా ఉంటూ ఏటువంటి తగాదాలు లేకుండా ఆనందంగా ఉంటారని వెల్లడించారు ఈ ర్యాలీలో ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మధుబాబు ,లాయర్లు కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, పార్వతయ్య ,కృష్ణయ్య ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనకు బాలు ఎంపిక



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు మండలంలోని దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయుడు , రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యం 15న బయలుదేరి ఫిన్లాండ్ లో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్నారు. ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడానికి ఆగస్టు 17 నుండి26వ తేదీ వరకు ఫిన్లాండ్ లోని తుర్కు యూనివర్సిటీ లో జరిగే ఎఫ్ .ఎల్ .ఎన్ శిక్షణా కార్యక్రమంలో బాలు పాల్గొంటారు. మొత్తం 29 మంది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరవు తున్నారు. 2025 సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల బాలసుబ్రమణ్యం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సంగతి విధితమే.తిరుపతి జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన బాలుని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.యన్.కుమార్, తొట్టంబేడు మండల విద్యాశాఖ అధికారులు భారతి,ముని తిరుమలయ్య, మండల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## బొప్పాయి రైతులకు స్థిరమైన ధరలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు

- ఎఫ్‌పీవోల ద్వారా రైతులే నేరుగా గ్రేడింగ్, ప్యాకింగ్, రవాణా చేపట్టాలి
- రైల్వే కోడూరు ప్రాంతంలో బొప్పాయి రైతులకు మార్కెటింగ్‌లో అపార అవకాశాలు





ప్రజా భూమి ప్రతినిధి,రైల్వే కోడూరు, తిరుపతిజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఉప్పరపల్లి పంచాయతీలో బొప్పాయి పంట హార్వెస్టింగ్ సీజన్, రైతులకు లభిస్తున్న ధరలు, మార్కెట్ పరిస్థితులను పరిశీలించి రైతులతో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి సాగు విస్తారంగా జరుగుతోందని, ప్రస్తుతం హార్వెస్టింగ్ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు లభిస్తున్న ధరలు, మార్కెటింగ్ విధానం, ఉత్పత్తి వ్యయాలు తదితర అంశాలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. రైల్వే కోడూరు ప్రాంతంలో గత సుమారు 20 సంవత్సరాలుగా అమలులో ఉన్న మార్కెటింగ్ విధానంలో ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు స్థానిక మధ్యవర్తుల ద్వారా రైతులతో ముందస్తు ఒప్పందాలు చేసుకుని విత్తనాలు సరఫరా చేస్తున్నారని తెలిపారు. అనంతరం పంట కోత, హమాలీల ద్వారా ప్యాకింగ్, లోడింగ్, వాహనాల ఏర్పాటు, రవాణా తదితర బాధ్యతలను కూడా వారే నిర్వహిస్తున్నారని వివరించారు.

ప్రస్తుతం కిలోకు రూ.17--18 వరకు ధర

ప్రస్తుతం బొప్పాయి ధర కిలోకు సుమారు రూ.17గా ఉందని, గత నెల రోజులుగా మార్కెట్ ధరలు సుమారు రూ.16 నుంచి రూ.20 మధ్య హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు నష్టపోకుండా చూడాలనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం వ్యాపారులు, మధ్యవర్తులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన సూచనలు చేయడంతో ఈసారి బొప్పాయి ధరలు కొంత స్థిరంగా ఉన్నాయని తెలిపారు. గత ఏడాది ఒక దశలో బొప్పాయి ధర కిలోకు రూ.5--6 వరకు పడిపోయిన పరిస్థితి ఏర్పడిందని, ఆ సమయంలో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని రైతులకు కనీస ధరగా కిలోకు రూ.9 అందేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు మెరుగ్గా ఉండటంతో రైతులకు కిలోకు సుమారు రూ.17--18 వరకు ధర లభిస్తోందని తెలిపారు. రైతులతో మాట్లాడిన సందర్భంగా వచ్చే పంటకు విత్తనాల ధరలు అధికంగా ఉండటం వల్ల సాగు వ్యయం పెరుగుతోందని రైతులు తమ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క మొక్కకు విత్తన వ్యయం సుమారు రూ.25 నుంచి రూ.35 వరకు అవుతోందని రైతులు తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల, వచ్చే నెలలో తదుపరి పంటకు సంబంధించిన విత్తన సరఫరా జరిగే సమయంలో రైతులపై అధిక భారం పడకుండా, విత్తన ధరలను నియంత్రించే అంశంపై అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం ద్వారా రైతులకు మరింత లాభదాయకంగా బొప్పాయి సాగు ఉండేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సీజన్‌లో రైల్వే కోడూరు ప్రాంతంలో సుమారు 2.50 లక్షల టన్నుల బొప్పాయి ఉత్పత్తి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే సుమారు 1.75 లక్షల టన్నుల పంటను రైతులు హార్వెస్ట్ చేశారని, మరో 10--15 రోజుల్లో మిగిలిన పంట కూడా హార్వెస్ట్ పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సీజన్‌లో గతంతో పోలిస్తే రైతులకు మెరుగైన ధర లభించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని, అందుకు సహకరించిన అధికారులు, వ్యాపారులు, సంబంధిత శాఖల అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు.

ఎఫ్‌పీవోల ద్వారా రైతుల ఆదాయం పెంచాలి

ప్రస్తుతం రైల్వే కోడూరు ప్రాంతంలోని రైతులు బొప్పాయి కోత నుంచి ప్యాకింగ్, లోడింగ్, రవాణా వరకు ఎక్కువగా మధ్యవర్తులపై ఆధారపడుతున్నారని కలెక్టర్ తెలిపారు. దీనివల్ల రైతులకు పంటకు లభించే తుది ధరలో పరిమిత ప్రయోజనం మాత్రమే దక్కుతోందని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లో రైతులు స్వయంగా పంట కోత, గ్రేడింగ్, ప్యాకింగ్, రవాణా వంటి ప్రక్రియలను నిర్వహించుకుంటూ మెరుగైన ధరలను పొందుతున్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో రైతులకు కిలోకు రూ.45--50 వరకు ధర లభిస్తున్న పరిస్థితులు ఉన్నాయని వివరించారు. రైల్వే కోడూరుకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన మార్కెట్లు సుమారు 5--6 గంటల రవాణా దూరంలో ఉన్నందున, ఈ ప్రాంత రైతులకు నేరుగా మార్కెట్లను చేరుకునే మంచి అవకాశం ఉందన్నారు. అందువల్ల గ్రామాల వారీగా రైతులను సమూహాలుగా ఏర్పాటు చేసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులే కలిసి పంటను కోసి, గ్రేడింగ్ చేసి, ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి ప్రక్రియలను నిర్వహిస్తే మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, రైతులకు మరింత మెరుగైన ధర, అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. బొప్పాయి సాగులో విత్తనాలు, ఎరువులు, ఇతర ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడంతో పాటు, దిగుబడి పెంచడం, మెరుగైన మార్కెటింగ్ విధానాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మారావారి పల్లినందు పామాయిల్ పంటను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమష్టిగా ముందుకు రావాలని, ఎఫ్‌పీవోలుగా ఏర్పడి నేరుగా మార్కెట్లతో అనుసంధానం కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు తాసిల్దార్ అమర్నాథ్, జిల్లా హార్టికల్చర్ అధికారి జయ భరత్ రెడ్డి, కోడూరు హార్టికల్చర్ ఆఫీసర్ భాస్కర్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ - విద్యార్థులు డిజిటల్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలి





ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు అంతర్జాతీయ యూత్ డే పురస్కరించికొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సైబర్ భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన అమరియు యాంటి ర్యాగింగ్ పై అవగాహన కల్పించేందుకు ఈరోజు చిత్తూరులోని సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ యుగంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా మరియు ఆన్‌లైన్ లావాదేవీలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి డా. సుబ్రహ్మణ్యం, పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి భారతి మాట్లాడుతూ, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లు మరియు సోషల్ మీడియా సందేశాలను నమ్మవద్దని తెలిపారు. క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఓటిపి పిన్ సి వి వి బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి కీలక సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని సూచించారు. డిజిటల్ అరెస్ట్, ఫేక్ జాబ్ ఆఫర్లు, ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు, ఫిషింగ్ లింకులు తదితర సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి డా. సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన పరిణామాలను వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా, యాంటీ ర్యాగింగ్‌పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టపరంగా నేరమని, సీనియర్ విద్యార్థులు జూనియర్లను వేధించకుండా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ర్యాగింగ్‌కు గురైన విద్యార్థులు భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం మాధకద్యవ్యాల నిర్మూలనపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు, పోలీసు అధికారులు, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీ గిరి, మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌పి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

### - ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఆర్ఎస్‌పి: బి. బాలకృష్ణ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి ఆర్ఎస్‌పి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తిరుపతి నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్ఎస్‌పి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తిరుపతి రాళ్లపల్లి గెస్ట్‌హౌస్‌లో నిర్వహించనున్న ఆర్ఎస్‌పి జిల్లా ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం, దేవేంద్ర థియేటర్ వీధి, కొర్లగుంట తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆర్ఎస్‌పి కన్వీనింగ్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ బి. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో ఆర్ఎస్‌పి డివిజన్ కార్యకర్తలు అలివేలు, శివంగి, రాజేశ్వరి, రజాక్, సూరి తదితరులు పాల్గొన్నారు. ప్రజలను నేరుగా కలుసుకుని ఆర్ఎస్‌పి జిల్లా ప్రథమ మహాసభల ఉద్దేశాలు, పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటాలను వివరించారు. అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌పి ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ బి. బాలకృష్ణ మాట్లాడుతూ పేదలు, కర్షకులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, నిరుపేదలు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ ఆర్ఎస్‌పి అని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజల పక్షాన పోరాటాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల జీవనోపాధి, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, పేదలకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వాలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని బాలకృష్ణ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రస్తావించకుండా, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ఆర్ఎస్‌పి లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తగినంత శ్రద్ధ చూపడం లేదని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజల బాగోగులు, వారి జీవన పరిస్థితుల మెరుగుదలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బాలకృష్ణ హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు ఆర్ఎస్‌పి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాళ్లపల్లి గెస్ట్‌హౌస్‌లో జరిగే ఆర్ఎస్‌పి జిల్లా ప్రథమ మహాసభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌పి నాయకులు, డివిజన్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్-2026 వినతులు, అభ్యంతరాల పరిష్కారంపై క్షేత్రస్థాయి తనిఖీ - జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్)–2026లో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, వివరాల సవరణ, చిరునామా మార్పు, మ్యాపింగ్ సమస్యలు తదితర అంశాలపై స్వీకరించిన వినతులు, అభ్యంతరాల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం రేణిగుంట మండలంలోని మామండూరు గ్రామపంచాయతీలో ఆకస్మికంగా తనిఖీ చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న వినతులు–అభ్యంతరాల విచారణ కార్యక్రమాన్ని , విచారణకు హాజరైన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామన్నారు. (ఎస్ ఐ ఆర్)సందర్భంగా స్వీకరించిన ప్రతి వినతి, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఓటరు జాబితాలో పేరును చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, ఓటరు వివరాల్లో తప్పులను సరిచేయడం, చిరునామా మార్పు, ఓటర్ల మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను నిర్ణీత విధానంలో పరిశీలించాలని సూచించారు. విచారణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం పాటించాలని, అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో చోటు కోల్పోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విచారణ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, సంబంధిత రికార్డుల నిర్వహణ, అర్హత నిర్ధారణ తదితర ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ( ఎస్ ఐ ఆర్)–2026 ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన సమాచారం అందించి, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తమ అభ్యంతరాలు, వినతులను నిర్ణీత విధానంలో సమర్పించుకునేలా అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి రేణిగుంట తహసీల్దార్ శ్రావణ కుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
గురువారం 13 ఆగష్టు 2026

# డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా గూడూరులో భారీ ర్యాలీ

## డీఎస్సీ పై వైసీపీ అసత్య ఆరోపణలు గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీలో అక్రమాలు జరిగాయని వైసిపి పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఎందుకు భర్తీ చేయలేకపోయారని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి నారా లోకేష్ టీచర్ పోస్టులు భర్తీ చేశారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్సీ టీచర్ల సంఘీభావ ర్యాలీ నిర్వహించారు టవర్ క్లాక్ సెంటర్ వద్ద మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి డీఎస్సీ టీచర్ ఉద్యోగులు మరియు



నాయకులు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం అక్కడి నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు టీచర్ ఉద్యోగులు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది ఆర్డీవో అరుణకుమారికి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టీచర్లకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించామని వైసిపి పార్టీ డిఎస్సి టీచర్ పోస్టుల్లో అక్రమాలు జరిగాయని అసత్య ప్రచారాలు చేస్తూ కోర్టుకు వెళ్లారని కోర్టు కూడా కేసును కొట్టి వేసిందని గుర్తు చేశారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా డీఎస్సీ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని దీనిపై ఉద్యోగాలు పొందిన వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని దురుద్దేశంతో వైసీపీ పార్టీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా ఆ పార్టీకి రావని పేర్కొన్నారు ఈ ర్యాలీలో నాయకులు ప్రసన్నలక్ష్మి ,కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి ,బిల్లు చెంచురామయ్య, రహీం ,శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,బాలకృష్ణ నాయుడు, దయాకర్ ,మోహన్ మట్టం శ్రావణి ,లీలావతి అన్ని మండలాల అధ్యక్షులు అనుబంధ సంఘ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం

## ఏ. ఐ.ఎస్.ఎఫ్ - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి శశి కుమార్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు రెండో పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ 91 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏ. ఐ. ఎస్.ఎఫ్ అధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏ. ఐ. ఎస్. ఎఫ్ నియోజకవర్గ నాయకులు మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి కుమార్ , ఏ. ఐ. ఎస్. ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు వై. సునీల్ మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు హస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని తెలిపారు. స్వతంత్రమే



జన్మహక్కు"అని భారతజాతి ఎలుగెత్తి నినాదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్ ,స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం ,అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని విద్యార్థులకు తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 90 సంవత్సరాలు పూర్తిచేసుకుని 91 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో విద్యను వ్యాపారం గా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ ఈకరణ కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూన్నారు అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత, ఉందని అన్నారు. గూడూరు నియోజకవర్గంలో కూడా ప్రభుత్వ రంగ విద్యా సంస్థల పై, వసతి గృహాల్లో మౌలిక వసతులకు అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి అనేక సమర శీల పోరాటాలు చేసిన విద్యార్థి సంఘం ఏ. ఐ.ఎస్. ఎఫ్ అని కొనియాడారు.భగత్ సింగ్ స్ఫూర్తి తో విద్యార్థులు తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రిజ్వాన్, వెంకటేష్, విజయ్ కుమార్ మాదేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అవయవ దాన దినోత్సవం ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరులోని శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు జీవన్దాన్ ఆర్గాన్ డోనార్ డాక్టర్ బండి శ్యామ సుందరరావు అలియాస్ మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్




షరీన్ ,ఆర్ఎంఓ ప్రసూన ,హాస్పిటల్ డాక్టర్స్ మరియు హాస్పిటల్ సిబ్బందిచే ప్రపంచ అవయవదాన దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహణ..... శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు జీవన్దాన్ ఆర్గాన్ డోనార్ డాక్టర్ బండి. శ్యామసుందర రావు అలియాస్ మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ . షేక్. షరీన్, మరియు ఆర్ ఎం ఓ డాక్టర్. పి. ప్రసూన సహకారం తో, గవర్నమెంట్ హాస్పిటల్ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీనిర్వహించి అవగాహన కల్పించిన అనంతరం సూపరింటెండెంట్ ప్రస్మగిస్తూ ఆర్గాన్ డొనేషన్ చేయడం వలన చాలా మంది ప్రాణాలు కాపాడు గలుగుతామ్, ప్రతి ఒక్కరు ఆర్గాన్ డొనేషన్ చేయగలరని విజ్ఞప్తి చేశారు. మరియు శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ , జీవన్దాన్ ఆర్గాన్ డోనర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు నా మహేశ్వరి ఆర్గాన్ డోనార్గా తన పేరు నమోదు చేయింకున్నారు అని ఇదే విదంగా ఆర్గాన్ డొనేషన్ గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించామని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ షరీన ఆర్ఎం ఓ ప్రసూన మరియు హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్. వెంకటాచలపతి, లక్ష్మీనారాయణ, శ్వేత, చారీస్మా మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి. లక్ష్మి కాంతం, హెడ్ నర్స్ నిర్మల , బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మునిసిపల్ కార్మికులకు 3 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి - ఏ ఐ టి యు సి.

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో గత 3 నెలలుగా పనిచేస్తున్న డైలీ వేజ్/ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీతాలు వెంటనే ఇవ్వాలి ఏఐటియుసి డిమాండ్. శ్రీకాళహస్తిమున్సిపాలిటీ డైలీ వేజ్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలి ఉద్యోగ



భద్రత కల్పించాలి. ఏఐటియుసి జిల్లా నాయకులు కత్తిరవి మాట్లాడుతూ పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల నిర్వహణ వంటి అత్యవసర సేవలన్నీ ఈ కార్మికుల శ్రమతోనే నడుస్తున్నాయి. జీతాల బకాయిలు మే, జూన్, జూలై 2026 నెలలకు సంబంధించి జీతాలు ఇప్పటివరకు చెల్లించలేదు. దీంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. డైలీ వేజ్ కార్మికులను ఇప్పటివరకు ఏపీకేఎస్ – ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ సంస్థ పరిధిలోకి తీసుకురాలేదు. దీనివల్ల ఈఎస్ఐ పిఎఫ్ , బీమా, పెన్షన్ వంటి కనీస సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడం లేదు. అనిశ్చిత ఉపాధి సంవత్సరాల తరబడి సేవలందిస్తున్నా శాశ్వత గుర్తింపు లేకపోవడంతో కార్మికులు అనిశ్చితిలో ఉన్నారు.బకాయి ఉన్న 3 నెలల జీతాలను వెంటనే ఒకేసారి చెల్లించాలి. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్ట్ కార్మికులందరినీ వెంటనే ఏపీకేఎస్ పరిధిలోకి చేర్చి ఈఎస్ఐ. పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి.కార్మికులకు కనీస వేతనాలు, యూనిఫాం, పని పరికరాలు, ప్రమాద బీమా అమలు చేయాలి. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్ పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపాలిటీ కార్మికులు నాయకులు జాన్ కోకిల హరి కొండమ్మ శారదమ్మ నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఆలయానికి ఎకరా స్థలం కేటాయింపు!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

తొండవాడ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నది ప్రక్కన వెలసిన శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్తీశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన ఒక ఎకరా స్థలాన్ని పూర్వపు ఆలయ ట్రస్టీ స్వర్గీయ మొగిలి సుందరరామిరెడ్డి గొప్ప మనసుతో పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని హార్టికల్చర్ ఉ సెరికల్చర్ భవన నిర్మాణానికి ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్తీశ్వరస్వామి వారి ఆలయానికి నూతన ట్రస్టీగా బాధ్యతలు స్వీకరించిన మొగిలి ఇందుమౌళి రెడ్డి సంపూర్ణ సహకారంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్,స్థానిక ఎమ్మెల్యే నాని ప్రోత్సాహంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డా" ఎస్. వెంకటేశ్వర్ భవిష్యత్ ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉన్న సెరికల్చర్ భవనంతో పాటు కలిపి ఒక ఎకరా స్థలాన్ని తిరిగి శ్రీ ఆనందపల్లి సమేత శ్రీ అగస్తేశ్వరస్వామి వారి ఆలయానికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది,తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ చేతుల మీదుగా నవీన్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ఉత్తర్వులను తీసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి శాలువతో కలెక్టర్ ని సత్కరించి ఆలయ అభివృద్ధికి గొప్ప మనసుతో సంపూర్ణ సహకారం అందించారని త్వరలో ఈ స్థలంలో ప్రారంభించబోయే "గోశాల" నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలను తమరి చేతుల మీదుగా జరిపించాలని నవీన్ విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పక తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఇచ్చిన అధికారిక ప్రభుత్వ ప్రొసీడింగ్స్ కాపీని ముక్కోటి శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ అగస్తీశ్వరస్వామి వారి గర్భాలయంలో ఉంచి ప్రధానార్చకునిచే నవీన్ పూజలు నిర్వహించారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో సిబ్బంది మద్యపానం సేవించలేదు -ఆలయ చైర్మన్ కంటి రామ్మోహన్రావు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు గూడూరు పట్టణంలోని రాజా వీధిలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఇటీవల అక్కడ పనిచేసే అశోక్ అనే వ్యక్తి మద్యం సేవిస్తూ మాంసం భుజిస్తూ ఉన్నట్లు




వార్తా కథనాలు పలు చానల్స్ లో ప్రచురితం అయ్యాయి. దీనికి సంబంధించి ఆలయ చైర్మన్ శ్రీ కంటి రామ్మోహన్రావు మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరణ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్న వెంకటేశ్వర స్వామి లో ఎవరు మద్యం సేవించలేదని అది ఆలయం పక్కన ఉన్న ఎండోమెంట్ కార్యాలయం అని అతను ఎండోమెంట్ కార్యాలయంలో పనిచేసే వ్యక్తి అని ఆయన స్పష్టం చేశారు ఎండోమెంట్ కార్యాలయం కేవలం ఒక్క ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించింది కాదని పలు ఆలయాలకి సంబంధించిన కార్యాలయం మద్యం సేవించిన అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తనకు తెలిసిన తక్షణమే ఈవోకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మార్చి రాదే ఏది ఏమైనాప్పటికీ ఆలయ కార్యాలయంలో మద్యం సేవించడం ఎంతో తప్పని ఆయన తెలిపారు అదే విధంగా బ్రహ్మోత్సవాల సమయంలో ఆలయంలోని అర్చకులు ప్రసాదాలు అమ్ముకుంటున్నట్లు దుంప్రచారాలు చేశారని ప్రసాదాలు అమ్ముకోవాల్సిన అవసరం అర్చకులకు ఏమాత్రం లేదన్నారు. ఆలయానికి ప్రసాదాలు తయారు చేసుకునేందుకు అనుకూలంగా ధర్మరాజుల స్వామి దేవాలయం ఉంటుందని ఆలయంలో ఇటువంటి ప్రత్యేక సమయంలోనైనా ఇతర ప్రత్యేక సందర్భాలలో అయినా ధర్మరాజులు స్వామి ఆలయం నుండే ప్రసాదాలు తయారుచేసి వెంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకురావడం జరుగుతుంది తప్ప ఎవరూ కూడా స్వామివారి ప్రసాదాలు అమ్ముకోవట్లేదని అమ్ముకోవాల్సిన అవసరం కూడా అర్చకులకు లేదని ఆయన స్పష్టం చేశారు. గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో ఆలయానికి చైర్మన్గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని తాను పదవీకాలం ఉన్నంతవరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆలయంలో తావివ్వని మరోసారి స్పష్టం చేశారు.

# వృద్ధురాలి 150 అంకణాల స్థల వివాదంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి

## -: లోకేష్ కుమార్ ని సస్పెండ్ చేసి ముద్దాయిగా చేర్చాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ మండలం పరిధిలోని అక్కారంపల్లి రెవెన్యూ విలేజ్, ఉపాధ్యాయ నగర్, మారస సరోవరం హోటల్ సమీపంలో ఉన్న 150 అంకణాల స్థలానికి సంబంధించి వృద్ధురాలు రుద్రరాజు సంపూర్ణమ్మకు న్యాయబద్ధమైన హక్కులు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ పత్రాలు తమ వద్ద ఉన్నాయని బాధితులు ఆర్. సంపూర్ణమ్మ,కూతురు జి. నీరజ, అల్లుడు జి. సుకుమార్ తెలిపారు. అయితే, తమ స్థలాన్ని ఇతరులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ వ్యవహారంలో గతంలో అలిపిరి పోలీస్ స్టేషన్లో పనిచేసిన లోకేష్ కుమార్ మరియు కొంతమంది వ్యక్తుల పాత్రపై తమకు అనుమానాలు ఉన్నాయని బాధితులు మన తిరుపతి ప్రెస్ క్లబ్ను ఆశ్రయించి ఆరోపించారు. అదేవిధంగా, సంబంధిత స్థలంలో బాధితులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు, సోలార్ ప్లాంట్, గదులు, మానవతా సంస్థ వాహనం కోసం నిర్మించిన షెడ్, మొక్కలు, బోరు తదితర ఆస్తులు ధ్వంసం చేయబడ్డాయని వారు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి అలిపిరి పోలీస్ స్టేషన్లో గతంలో నమోదైన క్రైమ్ నంబర్ 180/2025 కేసులో, సంబంధిత




అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం బాధ్యత నిర్ణయించాలని బాధితులు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకులు లేదా ఉన్నతాధికారుల పేర్లు ప్రస్తావిస్తూ తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని కొందరు వ్యక్తులు చెబుతున్నారని బాధితులు తెలిపారు. అయితే, ఈ ఆరోపణలన్నింటినీ సంబంధిత అధికారులు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా విచారించి వాస్తవాలను నిర్ధారించాలని మన తిరుపతి ప్రెస్ క్లబ్ కోరుతోంది. వృద్ధురాలికి సంబంధించిన స్థల హక్కులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, గతంలో జరిగిన లావాదేవీలు, పోలీస్ కేసులు, ఆస్తుల ధ్వంసానికి సంబంధించిన ఆధారాలను పరిశీలించి సమగ్ర విచారణ జరిపి మాకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం పచ్చని ప్రకృతిలో జీవిద్దాం -రేణిగుంట డిఎస్పి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. డీజీపీ ఆదేశాలతో రేణిగుంటలో వెయ్యి మొక్కల నాటకం.. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా రేణిగుంట మండలంలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం రేణిగుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు పచ్చదనం పెంపొందించడం అవసరమన్నారు. విద్యార్థులు కూడా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, రైటర్ చలపతి, పాఠశాల హెచ్ఎం శ్యామల, ఎంఈఓ రంగనాథం, డీవైఈఓ ఇందిరాదేవి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి. రెగ్యులర్ గా డిగ్రీ చదివే అవకాశం లేనివారికి, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (సార్వత్రిక విశ్వవిద్యాలయం) లో 2026– 27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సులో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ తెలిపారు. శ్రీకాళహస్తిలోని ఎస్. వి. ఏ.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం ఉందని, ఈ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి . వాణిశ్రీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో బి.ఏ, బీ.కాం, బీ.ఎస్సీ, బి.ఎల్ఐ.ఎస్సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఇందులో ప్రవేశానికై ఇంటర్మీడియట్, ఏపీఓఎస్,ఎన్ఐఓఎస్, పాలిటెక్నిక్ డిప్లమో, రెండేళ్ల ఐటిఐ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులైన వారు డిగ్రీలో చేరడానికి అర్హులని ఎస్వీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ తెలిపారు.. ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేరాలనుకునే అభ్యర్థులు శ్రీకాళహస్తిలోని ఎస్. వి. ఏ.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి ఓపెన్ యూనివర్సిటీ లెర్నర్ సపోర్ట్ సెంటర్ (ఎల్.ఎస్. సి) ను సంప్రదించాలని ఎల్.ఎస్.సి కోఆర్డినేటర్ డాక్టర్ సి. బాపనయ్య తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఆన్లైన్ అప్లికేషన్ సమర్పణ చేయడంలో లర్నర్ సపోర్ట్ సెంటర్ విద్యార్థులకు సహకారం అందచేస్తుందని డాక్టర్ సి.బాపనయ్య తెలిపారు.. కాబట్టి తమ సర్టిఫికెట్లతో విద్యార్థులు తమ కళాశాలకు విచ్చేసి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, ఇతర వివరాలకు 6302395612 నంబర్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ తెలిపారు.

# అవయవ దానం ఇంకొకరికి ప్రాణదానం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

అవయవ దానం వల్ల మనిషి చనిపోయిన ఇంకొకరి కి ప్రాణం నిలపవచ్చని అవయవ దానంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ షరీనా వెల్లడించారు . వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా గూడూరు పట్టణంలోనే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు హాస్పిటల్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు హాస్పిటల్ సూపర్డెంట్ షరీనా మాట్లాడుతూ వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించామని మనం చనిపోయిన తర్వాత కళ్ళు గుండె లివర్ అవయవ దానం వల్ల ఇంకొకరి రూపంలో బ్రతికే ఉంటామని తెలిపారు అవయవ దానంపై ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని వాటిని నమ్మవద్దని అవయవ దానం చేయదలచిన వారు ఆన్లైన్ ద్వారా తన పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో శ్యామ్ యాదవ్ వైద్యులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాల పరిశీలన

## కాటూరు సచివాలయంలో ఆధార పత్రాల స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు అనుసంధానం కాని ఓటర్లు, వివరాల సవరణ అవసరమైన ఓటర్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కాటూరు గ్రామానికి



చెందిన నోటీసులు అందుకున్న ఓటర్లు కాటూరు గ్రామ సచివాలయంలో హాజరై తమ వివరాలకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓటర్లు తమ గుర్తింపు, నివాసం, కుటుంబ వివరాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు వెంటనే సంబంధిత ఆధార పత్రాలతో హాజరై వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

# బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

## బాల్య వివాహాలతో మాతృ,శిశుమరణాలు పెరిగేప్రమాదం:ఆరోగ్యశాఖ హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ




బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, వాటి వల్ల మాతృ మరణాలు, శిశు మరణాలు పెరిగే ప్రమాదం ఉందని ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య విద్యాధికారి డి.ఎన్. వెంకటేశులు బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. యుక్తవయస్సు రాకముందే వివాహాలు జరగడం వల్ల బాలికలు చిన్న వయస్సులోనే గర్భం దాల్చి ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, రక్తహీనతతో పాటు మాతృ, శిశు మరణాల ప్రమాదం పెరుగుతుందని వివరించారు.బాలికలు శారీరకంగా, మానసికంగా, విద్యాపరంగా ఎదిగి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఆడబిడ్డకు ఉన్నత విద్య అందించి, జీవితంలో స్థిరపడిన తరువాత వివాహం జరిపించడం ద్వారా ఆరోగ్యకరమైన కుటుంబాలు, అభివృద్ధి చెందిన సమాజం నిర్మించవచ్చన్నారు. గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులు, యువతలో బాల్య వివాహాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా బాల్య వివాహాలు నిర్వహిస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 13 ఆగష్టు 2026

# బంగారు పాలెం హరిజనవాడకు చిరకాల స్మశాన వాటిక కల నెరవేర్చిన

## చిత్తూరు జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్



ప్రజాభూమి ప్రతినిధి బంగారు పాల్యం

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండలం హరిజనవాడకు చెందిన స్మశాన వాటిక సమస్యను తీర్చిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ 36 సెంట్లు భూమిని స్మశాన వాటికను గ్రామస్తులకు ఆగస్టు 11వ తారీఖున అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ షబ్బీర్ భాష మండల సర్వేయర్ లావణ్య మాజీ మండల అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు మండల అధ్యక్షులు ధరణి. జనార్ధన్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు నేతాజీ నాయుడు రాధాకృష్ణ నాయుడు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మరియు హరిజనవాడ గ్రామ పెద్ద సుబ్రహ్మణ్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన విద్యార్థి విభాగం నాయకుడు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మండల విద్యార్థి విభాగం నాయకుడు కె గిరీష్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చంద్రగిరి నియోజకవర్గంలో మెగా డియస్సీ లో జరిగిన అవకతవకులపై నిర్వహించిన నిరాహార దీక్షలు, భారీ ర్యాలీలు, నిరసన కార్యక్రమాల పై మాజీ ముఖ్యమంత్రి కి వివరించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని విద్యార్థి సమస్యలు తాజా రాజకీయ పరిస్థితులపై మాట్లాడామన్నారు.

# డీఎస్సీ ఉపాధ్యాయుల సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న అమరయ్య నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

2025 డిఎస్సి ఉపాధ్యాయుల నియమాకంపై, వైసిపి చేస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తో, గూడూరు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన, ఉపాధ్యాయుల చేపట్టిన, భారీ సంఘీభావ ర్యాలీకి ( టిడిపి ,బిజెపి, జనసేన) కూటమి నాయకులతో కలిసి టవర్ క్లాక్ సెంటర్ నుండి ఆర్డిఓ ఆఫీస్ దాకా, సంఘీభావ ర్యాలీలో పాల్గొని ఎమ్మెల్యే తో కలిసి, ఆర్డీవో, కి వినతిపత్రం సమర్పించిన,, శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం, ధర్మకర్త మండలి సభ్యులు, శ్రీ పేపళ్ల అమరయ్య నాయుడు

# ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ ని సన్మానించిన టిడిపి నేత పోట్లపూడి రాజేష్



ప్రజాభూమి ప్రతినిధి(నాయుడుపేట)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని నాయుడుపేటకు చెందిన టిడిపి నాయకులు ఎస్.జె జ్యువలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఘనంగా సన్మానించారు.బుధవారం నాయుడుపేట పట్టణంలోని సిహెచ్సి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన భోజన పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి టిడిపి నేత పోట్లపూడి రాజేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదలు ఒంటిలో బాగా లేక ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తూ ఉంటారని అలాంటి రోగులకు భోజన పథకంను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించడం అభినందనీయమని రాజేష్ కొనియాడారు..

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలిసిన లారీ ఓనర్ బాలాజీ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి బంగారుపాళ్యం,

చిత్తూరు జిల్లా పూతల పట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కు చెందిన తుమ్మేజి పల్లి గ్రామంలో నివాసము ఉండు మండల వై ఎస్ ఆర్ సి పి నాయకుడు లారీ ఓనర్ బాలాజీ రెడ్డి నిరంతరం ఎల్లవేళలా పార్టీ కార్యకలాపాలకు పాల్గొంటూ పార్టీ నీయమ లకు కట్టుబడి పార్టీ కోసం నిరంతరం గ్రామంలో మండలంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చే లారీ ఓనర్ బాలాజీ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలసి గ్రామంలోని మండలములోని పార్టీ కార్యక్రమా లు గురించి కొంతసేపు మాట్లాడుకున్నారు రాబోవు 2029 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో మీరు అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగలరని అతని మనసులో మాటను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తెలియజేశారు

# అమరావతి చిత్ర కళావీధిలో ఆర్టిస్ట్ వెంకటస్వామి ప్రతిభ



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం:

అమరావతి చిత్ర కళావీధి ప్రదర్శనలో మండలానికి చెందిన కుప్పం బాదూరు మాజీ సర్పంచ్ యం వెంకటస్వామి ప్రతిభ చాటుకున్నారు. ఇటీవల జరిగిన అమరావతి చిత్ర కళావీధి ప్రదర్శనలో 6 అడుగుల ఎత్తు, 4 అడుగుల వెడల్పు కలిగిన భారీ క్యాన్వాస్ క్లాత్‌పై శ్రీ వేంకటేశ్వర స్వామి పెయింటింగ్ ఆర్ట్‌ను ప్రదర్శించారు.ఈ కళాఖండం పర్యవేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు, ప్రముఖులు వెంకటస్వామిని ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. మాజీ ప్రజా ప్రతినిధి, వైఎస్ఆర్సిపి నాయకుడు సాధించిన ఈ విజయంపై మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# రాత్రి పగలు తేడా లేకుండా గ్రామగ్రామాన బెల్ట్ షాపుల దందా..!

## మద్యం మత్తులో కూలీల జీవితాలు ఛిద్రం.. అధికారుల మౌనం ఎందుకు?



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

అక్రమ విక్రయాలపై ఆరోపణలు.. మామూళ్ల వ్యవహారంపైనా అనుమానాలు.. స్పందించని అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం.తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో బెల్ట్ షాపుల వ్యవహారం రోజురోజుకూ ముదురుతున్నదన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గ్రామాల్లో మద్యం అందుబాటుపై నియంత్రణ ఉండాల్సిన సమయంలో, అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటూ పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా రోజువారీ కూలీలు, పేద, సామాన్య కుటుంబాలకు చెందిన వ్యక్తులు మద్యం బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి సంపాదించిన డబ్బులో గణనీయమైన భాగం మద్యానికి వెళ్తుండటంతో కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం అనే తేడా లేకుండా మద్యం లభిస్తోందన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

అక్రమ విక్రయాలపై అధికారుల నిఘా ఎక్కడ?

గ్రామాల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు ఉంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే వరదయ్యపాలెం మండలంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని స్థానికులు అంటున్నారు. బెల్ట్ షాపులపై ఫిర్యాదులు, ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదు? తనిఖీలు ఎన్ని జరిగాయి? ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎంత మద్యం స్వాధీనం చేసుకున్నారు? అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు తేలితే వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మామూళ్ల' ఆరోపణలపై విచారణ ఎప్పుడు?

ఇక బెల్ట్ షాపుల నిర్వాహకుల నుంచి కొందరు సంబంధిత సిబ్బందికి పెద్ద మొత్తంలో మామూళు వెళ్తున్నాయన్న ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమా? కాదా? అన్నది అధికారిక విచారణ ద్వారా తేలాల్సి ఉంది.అయితే ఇంత తీవ్రమైన ఆరోపణలు ప్రజల్లో చర్చకు వస్తున్నా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మామూళ్ల ఆరోపణల్లో వాస్తవం లేదంటే అధికారులు బహిరంగంగా ఖండించాలి; ఆరోపణల్లో నిజం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పేదెవరు?

గ్రామాల్లో మద్యం విక్రయాల నియంత్రణ కేవలం ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు.. ప్రజారోగ్యం, కుటుంబాల ఆర్థిక పరిస్థితి, గ్రామీణ సామాజిక వాతావరణంతో ముడిపడి ఉన్న సమస్య. అందుకే అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు కేవలం కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.వరదయ్యపాలెం మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనధికారిక మద్యం విక్రయ కేంద్రాలను గుర్తించి, బాధ్యులపై కేసులు నమోదు చేయడంతో పాటు అధికారుల నిర్లక్ష్యంపై కూడా ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోపణలకు అధికారులు ఇకనైనా స్పందిస్తారా? బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతారా మామూళ్ల' ఆరోపణల వెనుక నిజానిజాలను బయటకు తీస్తారా? వరదయ్యపాలెం మండల ప్రజలు ఇప్పుడు అధికారుల సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యం

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం-- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట)

కూటమి ప్రభుత్వ పరిపాలనలో ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యంతోపాటు పౌష్టికాహారాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. బుధవారం నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ రోగులకు ఉచిత భోజన వసతిని డా.నెలవల విజయశ్రీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో ఎక్కువ మంది సామాన్య,పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారని, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వారికి వైద్య సేవలతో పాటు పౌష్టికరమైన ఆహారం అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం,రాత్రి భోజనం ఉచితంగా అందించే డైట్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యుల సూచనల మేరకు అవసరమైన ప్రత్యేక ఆహారాన్ని కూడా అందించాలని సూచించారు. మందులు ఎంత ముఖ్యమో, రోగి త్వరగా కోలుకోవడా నికి పౌష్టికాహారం కూడా అంతే ముఖ్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మెనూ ప్రకారం రోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన,పౌష్టికమైన భోజనాన్ని సకాలంలో అందించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరా రు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్యం,మందులు, పరీక్షలు, భోజనం,అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు 786షేక్ రఫీ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జివిఆర్ నాయుడు,సంపూర్ణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు నానబాల సుబ్బారావు,మైలారి రాజశేఖర్,నిత్యా కృష్ణారెడ్డి, కాపులూరు చక్రపాణి,పలుకూరు ముత్యాలయ్య, మొండెం బాబు బల్లి ముత్యాలయ్య,గోను బాబు, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, వాకిరి వెంకటేశ్వర్లు, గిరి,పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 21న వరలక్ష్మీ వ్రతానికి వైభవంగా ఏర్పాట్లు

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు : టీటీడీ జేఈవో డా. ఎ. శరత్

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండకూడదు : ఎమ్మెల్యే పులివర్తి నాని -ఆన్ లైన్ లో ఈ నెల 13న టికెట్ల విడుదల

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో 21న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నానితో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శనం, క్యూలైన్లు, తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, భద్రత తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జేఈవో సూచించారు. గత అనుభవాలను సమీక్షించి, లోపాలను సరిదిద్దుతూ భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక అనుభూతి కల్పించాలని ఆదేశించారు. ఆగస్టు 21న శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. వ్రతం సందర్భంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, ఊంజల్‌సేవలను రద్దు చేసినట్లు తెలిపారు.



భక్తులకు విస్తృత సౌకర్యాలు

మహిళా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున క్యూలైన్లు, పెండాళ్లు, సూచిక బోర్డులు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని జేఈవో ఆదేశించారు. తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదం విస్తృతంగా అందించడంతో పాటు కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, గాజులు సిద్ధంగా ఉంచాలన్నారు. భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేలా భజన బృందాలను ఏర్పాటు చేయాలని, ఆలయం, ఆస్థానమండపం పరిసరాలను పుష్పాలు, విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించాలని సూచించారు. అవసరమైన శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య, భద్రతా సిబ్బందిని సమకూర్చుకోవాలని, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా పోలీసు, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండకూడదు : ఎమ్మెల్యే పులివర్తి నాని**

చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రద్దీకి అనుగుణంగా తాగునీరు, మజ్జిగ, పెండాళ్లు, పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. భక్తులకు సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.శ్రీ పద్మావతి అమ్మవారి కృపాకటాక్షాలతో చంద్రగిరి నియోజకవర్గంతో పాటు జిల్లా, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**13న ఆన్ లైన్ లో టికెట్ల విడుదల**

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గం.లకు ఆన్ లైన్ లో టికెట్లను విడుదల చేయనున్నారు. ఆఫ్ లైన్ టికెట్లను ఒక రోజు ముందు ఆలయ ముందు ఉన్న కౌంటర్ లో విడుదల చేయనున్నారు.

**వరలక్ష్మీ వ్రతానికి పురాణ ప్రాశస్త్యం**

స్కంద, భవిష్యోత్తర పురాణాల ప్రకారం పరమశివుడు పార్వతీదేవికి వరలక్ష్మీ వ్రత విశిష్టతను, ఆచరించే విధానాన్ని వివరించినట్లు అర్చకులు తెలిపారు. శ్రీ మహాలక్ష్మీ అవతరించిన దివ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతానికి విశేష ప్రాశస్త్యం ఉంది. భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించే మహిళలకు సత్సంతానం, దీర్ఘ సుమంగళీ సౌభాగ్యం, ఐశ్వర్యం, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం కలుగుతాయని పురాణాలు తెలియజేస్తున్నాయని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఎస్ఈ నరసింహమూర్తి, డీఈ రవిశంకర్‌రెడ్డి, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో శ్రీహరిరావు, కేటరింగ్ అధికారి విజయభాస్కర్, ఆలయ అర్చకులు, పోలీసు, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వ విధానాలను ఎండగడదాం

## సెప్టెంబర్ 1న '-ఛలో ఢిల్లీ

## -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు




ప్రజా భూమి ప్రతినిధి ఐరాల

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభు త్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టాల ని, ఇందులో భాగంగానే సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని అత్యంత జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. గురప్ప ఆధ్వర్యంలో కాణిపాకం పురవీధుల్లో సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర, నిరసన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామానాయుడు మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని... ప్రతి యువకుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని... సార్వత్రిక విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలని... మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని... రైతుల పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని... కార్మికుల హక్కులను పరిరక్షించాలని... బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించాలని... దళిత, ఆదివాసీలపై అకృత్యాలు, దాడులను నిలిపివేయాలని రామానాయుడు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, దాసరి చంద్ర, మణి, విజయ గౌరీ, రమాదేవి, జిల్లా సమితి సభ్యులు జమీలాభి, కోమల, విజయ్ కుమార్, రఘు, గజేంద్ర బాబు, ప్రజా నాట్యమండలి గాయకుడు కె. హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ తోలకాలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

నెల్లూరు జిల్లా గూడూరు రెండో పట్నం గాంధీ నగర్ లో ఒకవైపు టిప్పర్లు మరోవైపు నుంచి ట్రాక్టర్లు ద్వారా గ్రావెల్స్ తోలుతున్న వైనం అధికారుల అనుమతులు ఉన్నాయా లేవా. అనుమతులు రవ్వంత తోలేది కొండంత ఇక ఇదే అవకాశం అని కొందరు గాంధీ నగర్ కు చెందిన ట్రాక్టర్లు యజమానులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఎటువంటి ఇంటి పట్టాలు లేకుండా అధికారుల అనుమతి లేకుండా ఆక్రమణ నిర్మాణ చేసే వారికి మట్టి తోలుతున్నారు. గాంధీనగర్ లోని ఎన్టీఆర్ అపార్ట్మెంట్లో బ్యాక్ సైడ్ గ్రావెల్ పెద్ద గుంటగా లోయగా చేస్తూ అక్కడ గ్రావెల్ మొత్తం ఒకవైపు ట్రాక్టర్లు మరోవైపు టిప్పర్లు మట్టి తోలుకోబోతున్నారు అధికారులను అడిగితే అనుమతులు ఇవ్వలేదు అంటున్నారు ఎవరికీ అనుమతులు ఇచ్చారు ఎవరికి ఇవ్వలేదు అనే విషయం తెలియటం లేదు అధికారులు చెప్పటం లేదు గాంధీనగర్ లోని ట్రాక్టర్ యజమానులైతే రాత్రి పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ తోలుతున్నారు గతంలోఒక ఒక ట్రాక్టర్ యజమాని గాంధీనగర్ విఆర్ఓపై దౌర్జన్యం కూడా చేయగా పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు కూడా పంపారు అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన ఒకవైపు ప్రభుత్వ భూములు కబ్జా మరో వైపు గ్రావెల్ తోలకం ఇష్టారాజ్యంగా జరుగుతుంది గాంధీనగర్కి చెందినట్రాక్టర్లు డ్రైవర్లు హై స్పీడ్ తో వెళుతున్నారు. ఈ ఆక్రమంగా తోలే మట్టి తోలకంపై కనీసం గూడూరు ఆర్డీవో స్పందిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి - బీటెక్ రవి

- గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధికి రూ.10 లక్షలు డిఎంఎఫ్ నిధులు మంజూరు - బీటెక్ రవి
- ఫ్యాక్షన్ ప్రాంతంలో విద్యతో మార్పు -- హెడ్మాస్టర్ కృషి అభినందనీయం



ప్రజాభూమి,పులివెందుల

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపాలిటీలోని గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంలో విద్య ద్వారా మార్పు తీసుకురావడానికి హెడ్మాస్టర్ గంగిరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ పాఠశాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తన సోదరి కూడా ఇదే పాఠశాలలో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివి ప్రస్తుతం అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీలో హెచ్ ఓ డి గా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. గతంలో జరిగిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానన్న హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. డి ఎం ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించామని, అవసరమైతే మరో రూ.5-6 లక్షలు సొంత నిధులతో ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులను సెలవుల్లోనే పూర్తి చేయిస్తామని, ఎండ వేడి నుండి రక్షించేందుకు నీడ, ఇతర వసతులు కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామని చిన్నచూపు చూడొద్దు అంటూ దేశంలో ఎంతో మంది ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల నుండే వచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పట్టుదల, పోటీతత్వం ఎక్కువగా ఉంటుందని ప్రశంసించారు. జీవితంలో ఓటమిని విజయానికి తొలి మెట్టుగా చూడాలని సూచించారు. తాను రాజకీయ జీవితంలో తొలి ప్రయత్నంలో ఓడినా, తర్వాత ఎమ్మెల్సీగా విజయం సాధించా నని ఉదాహరణగా చెప్పారు. చదువులో సందేహాలు వస్తే భయపడకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించి పరిష్కరించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ రామనాయుడు,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తుగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాకట్టు సొమ్ము ఇవ్వకుండా మోసం -న్యాయం చేయాలంటూ ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

బంగారు కుదువ పెట్టిన బాధితుడు సొమ్ము చెల్లించినప్పటికీ బంగారు ఆభరణాలు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారంటూ ఆరోపిస్తూ ఓ వికలాంగుడు, అతని కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులు పాన్ బ్రోకర్ ఇంటి ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. బాధితుడికి న్యాయం చేసి, సంబంధిత పాన్ బ్రోకర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితుడు షామీర్ భాష తెలిపిన వివరాల మేరకు.. 2014లో హిందూపురానికి చెందిన భాస్కర్ అనే పాన్ బ్రోకర్ వద్ద సుమారు అర్ధ కిలో బంగారం కుదువ పెట్టి రూ.11.70 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం కుదువ పెట్టిన బంగారాన్ని విడిపించుకునేందుకు రూ.5 లక్షలు చెల్లించినప్పటికీ, మిగిలిన అసలు మొత్తంతో పాటు వడ్డీ చెల్లించి బంగారం తీసుకుంటానని పలుమార్లు కోరినా భాస్కర్ బంగారం తిరిగి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు హిందూపురం టూటౌన్ పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని బాధితుడు వాపోయారు. మే 30న టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ లింగన్న సమక్షంలో ఇరువర్గాల మధ్య పంచాయితీ జరిగినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో సీపీఐ హిందూపురం పట్టణ కార్య దర్శి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో షామీర్ భాష, ఆయన కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులు భాస్కర్ ఇంటి వద్ద బైఠాయించి సుమారు రెండు గంటలపాటు నిరసన తెలిపారు. కుదువ పెట్టిన బంగారం తిరిగి ఇచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్, ఆయన భార్య బంగారం విక్రయించామని, ఏమైనా ఉంటే కోర్టులో చూసుకోవాలని చెప్పినట్లు బాధితులు ఆరోపించారు. దీనిపై ఆందోళనకారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌కు రావాలని సూచించడంతో వారు పోలీసుల వద్దకు వెళ్లారు. అనంతరం ఏఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో ఇరువర్గాల వాదనలు, ఫిర్యాదులపై విచారణ చేపట్టారు. బాధితుడికి న్యాయం చేయడంతో పాటు ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బాధితుడు షామీర్ భాష, ఆయన భార్య అయేషా, కుటుంబ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సబీరా, ఆటో యూనియన్ అధ్యక్షుడు సమీవుల్లా, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

## - దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

## - డైరెక్టర్ విజయ్ ప్రకాష్



ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 2, 3, 4, 7, 13, 14 ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అకాడమిక్ బ్లాక్-1 నుంచి ప్రారంభమైన ర్యాలీలో విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేతబట్టి వందేమాతరం, హర్ ఘర్ తిరంగా నినాదాలతో క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వందేమాతరం గీతానికి విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించి, వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జె. దీప్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రమేష్ కైలాస్, డా. సిహెచ్. రత్నకుమారి, అనిత, కోటేశ్వరి, డా. పి. రవికుమార్, డా. జి. తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు, ఆర్కే వ్యాలీ క్యాంపస్ సాంస్కృతిక విభాగం అధిపతి మొహిద్దిన్ ఖాన్, మృదంగం మాస్టర్ నాగేష్ నాయక్, గాయని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




# అంగనవాడి అభివృద్ధి లక్ష్యంగా జ్ఞానజ్యోతి'పై శిక్షణ కార్యక్రమం

## -ఐసీడీఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ



ప్రజా భూమి శింగనమల

అంగనవాడి అభివృద్ధి లక్ష్యంగా రెండవ రోజు జ్ఞానజ్యోతి'పై శిక్షణ కార్యక్రమం ఐసీడీఎస్ సిడిపిఓ చల్ల లలితమ్మ అన్నారు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపిఒ చల్ల లలితమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్లలోపు చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసమే కృషి చేయాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పే విధానంలో మెళకువలపై శిక్షణ ఇచ్చామన్నారు. అభ్యాసనా నైపుణ్యాలు పెంపొందిస్తారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి పేరిట ప్రత్యేక శిక్షణను అధికారులు ఇస్తారన్నారు. నూతన విద్యా విధానం అమలులో భాగంగా బోధనా తీరుపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్ డి ఆర్‌పిలు పరశురాముడు శ్రీనివాసులు రామ్ మూర్తి అంగన్వాడీ సూపర్వైజర్లు కల్పన నేతాజీ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి-తిరువణ్ణామలై రహదారి అభివృద్ధికి ఎంపీల విజ్ఞప్తి



ప్రజాభూమి,పులివెందుల

తిరుపతి నుండి తిరువణ్ణామలై వరకున్న రహదారిని అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, తిరువణ్ణామలై ఎంపీ సి.ఎన్. అన్నాదురైలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో కలిశారు.తిరుపతి, కాణిపాకం, వేలూరు, తిరువణ్ణామలై వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లే భక్తుల రాకపోకలు రోజురోజుకు పెరుగుతున్నాయని, రహదారి విస్తరణ, భద్రతా ప్రమాణాలు పెంచాల్సిన అవసరం ఉందని వారు విన్నవించారు.ఈ రహదారి అభివృద్ధితో ఏపీ, తమిళనాడు రెండు రాష్ట్రాల ప్రజలు, భక్తులు, వ్యాపారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఎంపీలు తెలిపారు.ఈ అంశంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పుట్లూరు లో ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా బుధవారం అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ తో దర్శనమివ్వడం జరిగింది. దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతోఅమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

## -ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ప్రజా భూమి శింగనమల

అనంతపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.24,99,161/- విలువైన చెక్కులను నేడు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసాగా నిలుస్తోంది అని,ప్రజల కష్టాలను తెలుసుకుని, వారికి సహాయాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

నేడు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునుందని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33 కేవీ లైన్స్ మరమ్మతు కార్యక్రమం వున్నందున నల్లపురెడ్డి పల్లి,ఈ కొత్తపల్లి , మల్లికా ర్జునపురం నల్లగొండ వారి పల్లి,కణంపల్లి , మోట్నూతల పల్లి, మల్లికార్జునపురం, చంద్రగిరి, కే వేలమ్మవారిపల్లి ,వెంకటాపురం గ్రామాలకు,వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సప్లై లో అంతరాయం కలుగుతుందని, కావున గ్రామాలలోని ప్రజలు,రైతులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# పుట్లూరు మండలంలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు




ప్రజాభూమి, పుట్లూరు,

శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం లో ఎస్ ఐ ఆర్ 2026 జరుగుతున్న సమయంలో పుట్లూరు మండలం నకు సంబందించి 39 పోలింగ్ కేంద్రాలు ఉండేవని ప్రస్తుతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత 41 పోలింగ్ కేంద్రాలు అయినట్లు తహసిల్దార్ బాలమ్మ తెలిపారు.సూరెపల్లి లో 1, పుట్లూరు లో 1 పోలింగ్ కేంద్రాలు అధికమైనవి. గతంలో 214 నుండి 252 పిఎస్ లుగా వున్నవి. ప్రస్తుతం పిఎస్ 233 నుండి 273 మొత్తం 41 పిఎస్ లు ఉన్నవని తెలియజేయడమైనది. ఈ మార్పును ప్రతి ఒక్కరు గమనించగలరు. మరియు మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో (లాఖుఖ్రిశ్రీఎం) లో భాగంగా పుట్లూరు మండలమునకు సంబంధించి 3915 నోటిసులు వచ్చినవి. అందరు బి ఎల్ ఓ లు పోలింగ్ కేంద్రాలలో నోటీసు లు తీసుకొని వచ్చి విచారణలు చేపట్టేదరు. మరియు ఈ రోజు వరకు సుమారు 150 నోటీసు లకు మాత్రమె విచారణలు జరిగినవి. కావున అందరు బి ఎల్ ఓ లు మీకు సంబంధించిన నోటీసులకు జతపరచవలసిన పత్రములుతో మీ హియరింగ్ తేది నాడు కాని లేదా ముందుగా కాని తహశీల్దారు కార్యాలయమునకు హాజరై సమర్పించవలసినదిగా అందరు నోటీసు దారులను కోరినట్లు తహశీల్దారు తెలిపారు.

# విద్యార్థులను రాజకీయాలకు వాడుకోవడం సరికాదు - టీడీపీ నేతలు

**-వైకాపా ఒత్తిడితోనే విద్యార్థుల ర్యాలీ - టీడీపీ ఆరోపణ**

**-జగన్, అవినాష్ రెడ్డి ప్రమాణం చేసేందుకు సిద్ధమా? - టీడీపీ సవాల్**




ప్రజాభూమి,పులివెందుల

విద్యార్థులను రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం సరికాదని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. వైకాపా నేతల ఒత్తిడి కారణంగానే కళాశాలల మైనర్ విద్యార్థులను వైకాపా నిరసన ర్యాలీకి తరలించారని, వారికి పార్టీ కండువాలు కట్టి రాజకీయాలకు ఉపయోగించడం హేయమైన చర్య అని ఆరోపించారు.బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలోలి జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా కడప పార్లమెంటరీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కుల విజయకుమార్ రెడ్డి,సా రెడ్డి గంగాధర్ రెడ్డి, ఖాసీం వలి, బాబా ఫక్రుద్దీన్తదితరులు మాట్లాడారు.వైఎస్ జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలు ఈ ఘటనపై ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా?" అంటూ సవాల్ విసిరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంపీ అవినాష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇకపై భావితరాలకు ఇలాంటి పరిస్థితి రాకుండా టీడీపీ పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్‌రవి స్వయంగాకళాశాలలకు వెళ్లి యాజమాన్యాలను మందలించారని తెలిపారు. తల్లిదండ్రుల అనుమతి లేకుండా విద్యార్థులను రాజకీయాలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. ఈ మేరకు యాజమాన్యం సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.వైకాపా నేతలు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకొని తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పాలని కోరారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# వృద్ధురాలికి అండగా నిలిచిన కానిస్టేబుల్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ వద్ద బుధవారం స్పృహతప్పి పడిపోయిన ఓ వృద్ధురాలికి చిలమత్తూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చంద్రమోహన్ మానవత్వంతో అండగా నిలిచారు. మార్కెట్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధురాలిని గమనించిన చంద్రమోహన్ వెంటనే ఆమె వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆమెకు అవసరమైన సహాయం అందించి సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టారు. వృద్ధురాలి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నించడంతోపాటు ఆమె కుటుంబ సభ్యులను గుర్తించే ప్రయత్నం చేశారు. విధి నిర్వహణలో భాగంగా మాత్రమే కాకుండా ఆపదలో ఉన్న వారికి మానవత్వంతో స్పందించడం ద్వారా కానిస్టేబుల్ చంద్రమోహన్ పలువురి ప్రశంసలు అందుకున్నారు. పోలీసు సిబ్బంది ప్రజల భద్రతతోపాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# విరాటపర్వం పఠనంతో లోక కళ్యాణం - డాక్టర్ తులసి రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థానం నందు శ్రీమద్ భగవద్గీత ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జులై 15 నుండి ఆగస్టు 12 వరకు నెలరోజుల పాటు విరాటపర్వ పఠనం-వ్యాఖ్యానంకార్యక్రమం నిర్వహించారు.సకాలంలో వర్షాలు కురవాలని, లోక కళ్యాణం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. చివరి రోజు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ, మహాభారతం ఒక గొప్ప ధర్మశాస్త్రమని, అందులోని విరాటపర్వాన్ని భక్తితో చదివితే ఆ ప్రాంతంలో సుభిక్షత ఉంటుందని అన్నారు. అందుకే తెలుగు వారికి విరాటపర్వం అత్యంత ప్రీతిపాత్రమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీహరి అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యురాలు డాక్టర్ ప్రియాంక మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

వైద్యురాలు డా. ప్రియాంక మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలిని మాది ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రాజమహేంద్రవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైద్యురాలు డా. ప్రియాంక మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. ఒక యువ వైద్యురాలు అతి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం వైద్య సమాజానికే కాకుండా ప్రతి ఒక్కరికీ తీవ్ర విషాదకరం. నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలు సమాజానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. డా. ప్రియాంక ప్రమాదానికి బాధ్యులైన వ్యక్తులను చట్టపరంగా పూర్తిగా విచారించి, నేరం రుజువైతే కఠినమైన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరుతున్నాను. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా దర్యాప్తును వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి.ఒక వైద్యురాలి ప్రాణాన్ని కోల్పోయిన ఈ ఘటన ఇకపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా మనందరికీ ఒక హెచ్చరిక కావాలి. మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి వాటిపై ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలి. డా. ప్రియాంక కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని డాక్టర్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన

## - వేధింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ఐ. తిరుపాల్ నాయక్



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ఉర్దూ జూనియర్ కళాశాలలో మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో వ్యక్తిగత సమాచారం, ఫొటోలను అపరిచితులతో పంచుకోకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని, మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థినులు తమ చుట్టూ జరిగే అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డి.బి. కాలనీ పార్కు పనులు పరిశీలన

## -15న ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలోని డి.బి. కాలనీలో నూతనంగా నిర్మించిన పార్కు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా పార్కును ప్రారంభించనున్న నేపథ్యంలో బుధవారం అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్‌తో కలిసి కమిషనర్ పార్కును పరిశీలించారు. పార్కులో చేపట్టాల్సిన అభివృద్ధి, సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, డి.బి. కాలనీ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం నడక, వ్యాయామం, విశ్రాంతికి అనువుగా పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం, పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యతనిస్తూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పార్కు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆగస్టు 15న నిర్వహించనున్న పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ గంగులయ్య, సీఓలు నాగేంద్ర, సదాశివతో పాటు మున్సిపల్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
గురువారం, ఆగష్టు 13, 2026
12

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## విఆర్ పురం మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
## పలు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
## పలు గ్రామాల్లో వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరికలు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. బుధవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధి పై "ఇంటింటికీ తెలుగుదేశం"* కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మండలంలోని ములకనపల్లి పంచాయ తీలోని, జల్లివారి గూడెం, కుంజవారిగూడెం, కొత్తపేట, ములకనపల్లి, కుందులూరు పంచాయతీలోనీ కుందులూరు, తెల్లవారిగూడెం గ్రామాల్లో, చిన్నమట్టపల్లి పంచాయతీలోని ప్రత్తిపాక, చిన్నమట్టపల్లి గ్రామాల్లో, రేకపల్లి పంచాయతీలోని ఉమ్మడివరం, అన్నవరం గ్రామాల్లో, రాజుపేట పంచాయతీలోని రాజుపేట కాలనీలో, వడ్డిగూడెం పంచాయతీ ఒడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు గ్రామస్తులు పూలమాలలు వేసి, తిలకం నుదుటిన తిలకందిద్ది హారతులు ఇచ్చి ఆమెకు ఘనంగా ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈపర్యటనలో ఆమె రామవరం పంచాయతీలోనీ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేసి, 'కూటమి ప్రభుత్వం



రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి సంక్షే మం' డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా శ్రీరామగిరి గ్రామంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన నాళ్లరపు నవీన్ కుటుంబాన్నీ పరామర్శించారు.

ఈ సంద ర్భం గా ఆమె మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసి తులవుతున్న ప్రతి ఒక్క అర్హుడైన నిర్వాసితునికి కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఎవరు అధ్యర్య పడొద్దని ఆమె పేర్కొన్నారు. దేశం గర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని అలాగే మేనిఫెస్టోలో ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి ప్రభుత్వం అందిస్తున్నదని, గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీరామలింగ చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న బీటెక్ రవి దంపతులు

## సకాలంలో వర్షాలు పడి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి, నాలుగో వార్షికోత్సవం వేడు క లను పురస్క రించుకొని బుధవారం అంగ రంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యు లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, పులివెందుల జడ్పి టిసి మారెడ్డి లత రెడ్డిలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మెండుగా ప్రజలపై ఉండాలని ఆకాం క్షించారు. వర్షాలు సకాలంలో పడి రైతు లు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అంతకుముందుగా ఆలయ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలతో ఆహ్వానం పలికి దుశాల్వాలతో పూలహారాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థాన దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా బేసిక్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాభూమి కుకునూరు



ఏలూరు జిల్లా కుకునూరు మండలంలో ఐదు స్కూల్స్కు విద్యా ర్థుల విద్య అభివృద్ధిని ప్రోత్స హించాలనే ఉద్దేశంతో సమాచార హక్కు చట్టం పరిర క్షణ వేదిక మరియు మానవ హక్కుల జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బేసిక్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ గిరి భగవాన్ దాస్ చేతుల మీదగా నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని ప్రతి రోజు స్కూల్లో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని వింటూ చిన్నత నం నుండి మంచి అలవాట్లు చేసుకుంటూ చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని మీ వలన స్కూలు కు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ ప్రయోజకులు కావాలని అందుకు చదివే ముఖ్య ఆయు ధమని పిల్లల్ని ప్రోత్సహించడం జరిగింది.

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ వేదిక పోలవరం నియోజకవర్గ అధ్యక్షుడు మూట ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి చిన్నారు చేతిలో పుస్తకం ప్రతి విద్యార్థికి విద్య అందాలి అనే లక్ష్యంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం సుధాకర్ ,బుయ్యని నాగేశ్వరరావు ,వేణుగోపాల్ గొర్రె రంగారావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదాం

ప్రజాభూమి కుకునూరు

కుకునూరు సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి 74 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు, సిపిఎం మండల కార్యదర్శి ఎర్నం సాయికిరణ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయాల వరకు ప్రజాస్వామ్యం లౌకికవాదం సామాజిక న్యాయం శాస్త్రీయ ఆలోచన పరిరక్షణ కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. మతోన్మాద రాజకీయాలను ప్రజలను మతాల పేరుతో విభజించే విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఐక్యం చేసేందుకు సీతారాం ఏచూరి చేసిన కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు .ప్రజలు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగుతూ మూఢనమ్మకాలు మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలవాలని కార్మికులు, రైతులు, పేదలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి ఆశయాలను ఆచరణ కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కారం రమేష్ ,దారా కృష్ణ, పాకా కిషోర్, పాంచాలి తదితరులు పాల్గొన్నారు.



# రత్నంపేటలో గడపగడపకు వైయస్సార్..







ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో 22 వ వార్డ్ పిట్టవారి వీధి,కొండపల్లి వారి వీధి, రత్నంపేట, ముచ్చిమిల్లి రోడ్డు లో గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమాన్ని ఆపార్టీ శ్రేణులు నిర్వహించారు ఈ మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్ర మానికి మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ , ఆయన తనయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజలతో బోస్ , సూర్య ప్రకాష్ లు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి గత ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు, ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు మధ్య ప్రజలు గమనిస్తున్న తేడాలను తెలుసు కుంటూ ప్రతి కుటుంబంతో మమేకమయ్యారు.

ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా వైఎస్సా ర్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూడిలో టీడీపీ కార్యకర్తల సమావేశం

## ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే ముప్పిడి

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



మండలంలోని తాళ్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అనంతరం గ్రామంలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలను నేరుగా కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని మరే రాష్ట్రంలోనూ వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు అందించడం లేదని, పేద ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.4 వేల పింఛన్‌ను అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు.పెంచిన పింఛ న్లు, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాల అమలు, వాటి ద్వారా లబ్ధి పొందుతున్న వివరాలను ప్రజలతో ఎమ్మెల్యే చర్చించారు. గ్రామంలోని పలువురు మహిళలు కొత్త పింఛన్లు ఎప్పుడు వస్తాయని అడగగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు నెలల వ్యవధిలో కొత్త పింఛన్లు మంజూర య్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉడత వీరేంద్ర, కడల్ కిరణ్, అల్లూరి రాంబాబు, అన్నమరెడ్డి రమణ, సొసైటీ అధ్యక్షుడు అనపర్తి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సుభద్ర, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి కుకునూరు

ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ కుకునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల కార్యదర్శి సారంగి సౌర్య జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాడాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆదర్శ్, రాంచరణ్ ,సాయికిరణ్, పూజాయిఫ్, వెంకన్న బాబు ,రవీంద్ర ,నాగచైతన్య, బిట్టు కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, ఎం వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రతో స్వాతంత్ర్య వేడుకలకు సన్నద్ధం

ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:

ఏలూరు జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు ఆగిరిపల్లి మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది బుధవారం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నద్ధత చాటారు. ఈ సందర్భంగా డీఎల్‌డీఓ అనురాధ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛత, దేశభక్తిపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు ఆనంద్ కుమార్ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, బి ఎస్ లక్ష్మి, సహ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు







# రాష్ట్ర స్థాయి అమరావతి వాలీబాల్ ఛాంపియన్ షిప్ కు గొల్లపాలెం జెడ్పీ విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జిఎంసిబాలయోగి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ సెలక్షన్స్ లో గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముర్రే లోవ దుర్గా ప్రసాద్, బొమ్మిడి భీమా వెంకట దుర్గా ప్రసాద్, లంకా మహా దేవ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 19 నుండి 22 వరకు తిరుపతి లో జరిగే అమరావతి ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారు అని పాఠశాల పీడీ జి సునీల్ కుమార్ తెలిపారు. విద్యార్థుల ను స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ రాంబాబు ,పాఠశాల హెచ్ ఎం ఎస్ ఎస్ బి సుశీలా మణి, పేరెంట్స్ కమిటీ ఎం శివ .శంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి, చుండ్రు వీర్రాజు చౌదరి,తోట కృష్ణ,తాడి వాసు రెడ్డి,అంగర శ్రీను, పలివెల రాజు,పీడీ ఇమ్మనాయెల్ రాజ్, గంగరాజు, ప్రసాద్, శ్రీను బాబు, ప్రమీల తదితరులు ప్రశ్నిసించి అభినందనలు తెలిపారు.

# నిర్వాసితులు కోరుకున్న చోటే పునరావాసం

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం



ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా వడ్డిగూడెం గ్రామంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కి బుధవారం స్తానిక వడ్డిగూడెం నిర్వాసితులు కొత్తపల్లి లో పునరావాసం వద్దు అని కోరారు, అలాగే కొయ్యలగూడెం, తాడ్వాయి, తిరువూరు పునరావాసం కోరుకున్నారు. దీనికి స్పందించిన ఆమె పోలవరం నిర్వాసిత ప్రజలు వారు కోరుకున్న చోటే పునరావాసం కల్పించబడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో నిర్వాసిత ప్రజల ముఖాలలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677